11వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
ప్రకటన కర్తలకు, పాఠకులకు, తెలుగు ప్రజలకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పెన్‌పవర్ వారి

# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక | PEN POWER TELUGU DAILY | ప్రశ్నించడం మన హక్కు

సంపుటి : 9 సంచిక : 93 పేజీలు :8 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : కాకినాడ మంగళవారం 9 డిసెంబర్ 2025 వెల : 1/-రూ ॥

VOLUME :9 ISSUE : 93 PAGES :8 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : KAKINADA TUE 9 DECEMBER 2025 PRICE : 1/- RS

Simultaneously Published form Kakinada,Ongole,Visakhapatnam,Bapatla,Narasarao Peta, YSR Kadapa,Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari,West Godavari,Eluru,Guntur,SPSR Nellore,Tirupati,Chittor,Kurnool,Anantapur

# జాతీయ సగటును మించిన ఏపీ జీఎస్‌డీపీ...

## గణాంకాలు విడుదల చేసిన సీఎం చంద్రబాబు

- సీఎం చంద్రబాబు పవర్ పాయింట్ ప్రజంటేషన్
- 2025-26 తొలి అర్థ సంవత్సరంలో 10.91 శాతం జీఎస్‌డీపీ వృద్ధి నమోదు
- పారిశ్రామిక రంగంలో 12.05 శాతం, సేవల రంగంలో 11 శాతం వృద్ధి
- గత ఐదేళ్లలో రాష్ట్రం రూ.7 లక్షల కోట్ల జీఎస్‌డీపీ నష్టపోయిందన్న సీఎం
- తలసరి ఆదాయం జాతీయ సగటును దాటి రూ.2.66 లక్షలకు చేరింది
- ఈ ఆర్థిక సంవత్సరానికి 17.11 శాతం వృద్ధి సాధించడమే లక్ష్యమని వెల్లడి




పెన్ పవర్ డెస్క్:ఆంధ్రప్రదేశ్ ఆర్థిక వ్యవస్థ తిరిగి ప్రగతి పథంలో పరుగులు పెడుతోంది. 2025-26 ఆర్థిక సంవత్సరం తొలి అర్ధ భాగంలో రాష్ట్ర స్థూల ఉత్పత్తి (జీఎస్‌డీపీ) వృద్ధిరేటు 10.91 శాతంగా నమోదైంది. ఇదే కాలానికి జాతీయ సగటు 8.8 శాతంతో పోలిస్తే ఇది గణనీయంగా అధికం. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు సోమవారం మీడియా సమావేశంలో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా రంగాల వారీగా ఆర్థిక ప్రగతి వివరాలను వెల్లడించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఆర్థిక రంగం తిరిగి గాడిలో పడిందని, అన్ని రంగాల్లోనూ సానుకూల వృద్ధి కనిపిస్తోందని ఆయన స్పష్టం చేశారు.

**రంగాల వారీగా ప్రగతి ఇలా...!**

2025-26 రెండో త్రైమాసికం నాటికి వ్యవసాయం, పారిశ్రామిక, సేవా రంగాల్లో బలమైన వృద్ధి నమోదైనట్లు సీఎం వివరించారు. ఈ త్రైమాసికంలో వ్యవసాయ, అనుబంధ రంగాల స్థూల విలువ జోడింపు (జీవీఏ) రూ.1,25,571 కోట్లుగా ఉండగా, పారిశ్రామిక రంగం జీవీఏ రూ.86,456 కోట్లు, సేవల రంగం జీవీఏ రూ.1,60,075 కోట్లుగా నమోదైంది. ముఖ్యంగా పారిశ్రామిక రంగం 2.78 శాతం నుంచి ఏకంగా 12.20 శాతానికి ఎగబాకి జాతీయ సగటును అధిగమించడం విశేషం.వ్యవసాయ రంగంలో 11.43 శాతం వృద్ధిరేటు సాధించగా, అందులో మత్స్య, ఆక్వాకల్చర్ రంగాల్లో రికార్డు స్థాయిలో 26.27 శాతం వృద్ధి కనిపించింది. వరి దిగుబడి గతంతో పోలిస్తే 23.95 శాతం పెరిగి 3.64 లక్షల మెట్రిక్ టన్నులకు చేరింది. అరటి దిగుబడిలో అనూహ్యంగా 151.2 శాతం వృద్ధితో 37.31 లక్షల మెట్రిక్ టన్నుల ఉత్పత్తి నమోదైంది. మత్స్య, రొయ్యల దిగుబడి కూడా వరుసగా 17.30, 27.09 శాతం పెరిగింది.పారిశ్రామిక రంగంలో మైనింగ్ 18.43 శాతం, తయారీ రంగం 11.66 శాతం, నిర్మాణ రంగం 11.81 శాతం వృద్ధిని నమోదు చేశాయి. విద్యుత్ ఉత్పత్తి 19.12 శాతం పెరిగి 26,837 మిలియన్ యూనిట్లకు చేరుకుంది. సేవల రంగంలో రియల్ ఎస్టేట్ 14.31 శాతంతో అగ్రస్థానంలో నిలవగా, ఆతిథ్య రంగం 8.50 శాతం, రవాణా రంగం 5.99 శాతం వృద్ధిని సాధించాయి. ఈ త్రైమాసికంలోనే జల రవాణా ద్వారా 52.50 మిలియన్ టన్నుల కార్గో రవాణా జరగగా, 14.98 లక్షల మంది విమాన ప్రయాణాలు చేశారు.

**గత ఐదేళ్ల పాలనతో పోలిక**

ఈ సందర్భంగా 2014-19 మధ్య టీడీపీ పాలన, 2019-24 మధ్య గత ప్రభుత్వ పాలనలో నమోదైన వృద్ధిరేటును చంద్రబాబు పోల్చిచూపారు. 2014-19 మధ్య జీఎస్‌డీపీ వృద్ధి 13.49 శాతంగా ఉంటే,

వివరాలు 2లో..

### ఇండిగో సంక్షోభానికి ఆ సంస్థలోని అంతర్గత సమస్యలే కారణం

- రాజ్యసభలో ఇండిగో సంక్షోభంపై రగడ
- సిబ్బంది రోస్టరింగ్, ప్రణాళికలో వైఫల్యమే సమస్యకు మూలమన్న రామ్మోహన్
- టికెట్ ధరలు పెంచకుండా పరిమితులు విధించినట్లు వెల్లడి



పెన్ పవర్ డెస్క్:దేశవ్యాప్తంగా లక్షలాది మంది ప్రయాణికులను తీవ్ర ఇబ్బందులకు గురిచేసిన ఇండిగో సంక్షోభంపై కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు స్పందించారు. ఇది పూర్తిగా ఇండిగో సంస్థ అంతర్గత సమస్యల వల్లే తలెత్తిందని, ప్రభుత్వ నిబంధనల వల్ల కాదని ఆయన స్పష్టం చేశారు. పార్లమెంట్ శీతాకాల సమావేశాల సందర్భంగా రాజ్యసభలో ఎంపీ ప్రమోద్ తివారీ అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానమిచ్చారు.
"ఇండిగో సంక్షోభాన్ని ప్రభుత్వం తేలిగ్గా తీసుకోవడం లేదు. ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షిస్తున్నాం. ఈ సమస్యకు ప్రధాన కారణం ఇండిగో సిబ్బంది రోస్టరింగ్, అంతర్గత ప్రణాళిక వ్యవస్థలో ఉన్న లోపాలే. కొత్తగా తెచ్చిన విమాన సిబ్బంది పనివేళల పరిమితి నిబంధనలతో ఎలాంటి సంబంధం లేదు" అని రామ్మోహన్ నాయుడు వివరించారు. అందరితో చర్చించిన తర్వాతే ఈ నిబంధనలు రూపొందించామని, డిసెంబర్ 3 వరకు సర్వీసులు సజావుగానే నడిచాయని గుర్తుచేశారు.ఖఈ సంక్షోభం కారణంగా ప్రయాణికులు ఎదుర్కొన్న తీవ్ర అసౌకర్యానికి చింతిస్తున్నామని మంత్రి తెలిపారు. ఇదే సమయంలో, విమాన టికెట్ ధరలు అడ్డగోలుగా పెంచకుండా ప్రభుత్వం

వివరాలు 2లో..

### రామ్మోహన్ నాయుడు రాజీనామా చేయాలి

- విమానయాన సంక్షోభంపై కేంద్రమంత్రి రామ్మోహన్‌పై తమ్మినేని విమర్శలు
- రామ్మోహన్ అసమర్థత వల్లే విమాన సర్వీసులు కుప్పకూలాయని విమర్శ
- దేశం పరువు పోయిందని మండిపాటు



వివరాలు 2లో..

### కేంద్రమంత్రితో నాదెండ్ల భేటీ...

**ఏపీ పౌరసరఫరాల శాఖ పనితీరుపై ప్రహ్లాద్ జోషి ప్రశంసలు**



- కేంద్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషితో నాదెండ్ల మనోహర్ భేటీ
- సీఎంఆర్ డెలివరీలో ఏపీ పనితీరుపై కేంద్రమంత్రి నుంచి ప్రశంసలు
- జనవరి నుంచి రాష్ట్రానికి అదనంగా గోధుమలు, రాగుల కేటాయింపునకు అంగీకారం
- క్యూఆర్ కోడ్‌తో బియ్యం ట్రాకింగ్ అమలు చేసిన తొలి రాష్ట్రంగా ఏపీ గుర్తింపు
- ధాన్యం సేకరణ వేగవంతం.. రైతులకు 24 గంటల్లోనే చెల్లింపులు

పెన్ పవర్ డెస్క్:ఆంధ్రప్రదేశ్‌లో ధాన్యం సేకరణ, పౌరసరఫరాల వ్యవస్థ పనితీరుపై కేంద్ర ప్రభుత్వం ప్రశంసలు కురిపించింది. కస్టమ్ మిల్లింగ్ రైస్ (సీఎంఆర్)ను సకాలంలో, స్థిరంగా కేంద్రానికి అందిస్తున్న ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అని

వివరాలు 2లో..

### మావోయిస్టులకు భారీ ఎదురుదెబ్బ.. రూ.3 కోట్ల రివార్డున్న కమాండర్ లొంగుబాటు



- ఛత్తీస్‌గఢ్‌లో 11 మంది మావోయిస్టుల లొంగుబాటు
- రూ.3 కోట్ల రివార్డు ఉన్న మావోయిస్టు నేత రాంధెర్ లొంగుబాటు
- ఎంఎంసీ జోన్ బాధ్యతలు చూస్తున్న రాంధెర్

పెన్ పవర్ డెస్క్:మావోయిస్టు ఉద్యమానికి మరో భారీ ఎదురుదెబ్బ తగిలింది. ఛత్తీస్‌గఢ్‌లో

వివరాలు 2లో..

### ఇండిగో ప్రయాణికులకు రూ.827 కోట్ల రిఫండ్



- మిగిలిన వారికి డిసెంబర్ 15 లోగా చెల్లింపులు జరుపుతామని వెల్లడి
- డిసెంబర్ 1 నుంచి 7 వరకు 5,86,705 టిక్కెట్లు రద్దు
- రూ.570 కోట్లు ప్రయాణికులకు అందినట్లు ప్రకటన

పెన్ పవర్ డెస్క్:విమాన సర్వీసులు నడపలేక తీవ్ర సంక్షోభం ఎదుర్కొం టున్న ఇండిగో ఎయిర్ లైన్స్ ఇప్పటివరకు పలువురు ప్రయాణికులకు రూ.827 కోట్లు రిఫండ్ చేసింది. మిగిలిన వారికి

వివరాలు 2లో..

### దొంగతనం చేసిన వ్యక్తే పశ్చాత్తాపం చెందుతుంటే... జగన్ ఇంకా వెనకేసుకొస్తున్నారు



- పరకామణి దొంగతనం కేసులో జగన్‌పై మంత్రి రాంప్రసాద్ రెడ్డి తీవ్ర విమర్శలు
- పరకామణి దొంగను జగన్ వెనకేస్తున్నారంటూ విమర్శలు
- గంజాయి సరఫరాదారు కొండారెడ్డిని సైతం జగన్ వెనకేస్తున్నారని ఆరోపణ

వివరాలు 2లో..

### తిరుపతి ఘటనపై హోంమంత్రి అనిత సీరియస్..

**దర్యాప్తు కోసం ఒడిశాకు ప్రత్యేక బృందం**

- తిరుపతి సంస్కృత వర్సిటీ ఘటనపై స్పందించిన హోంమంత్రి అనిత
- కేసు పురోగతిపై తిరుపతి ఎస్పీతో ఫోన్‌లో ఆరా
- నిందితులను ఎట్టిపరిస్థితుల్లోనూ వదిలిపెట్టబోమని స్పష్టీకరణ



పెన్ పవర్ డెస్క్:తిరుపతిలోని రాష్ట్రీయ సంస్కృత విశ్వవిద్యాల యంలో విద్యార్థినిపై జరిగిన లైంగిక దాడి ఘటనపై రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత తీవ్రంగా స్పందించారు. ఈ కేసు దర్యాప్తు పురోగతిపై తిరుపతి ఎస్పీ, ఇతర పోలీసు ఉన్నతాధికారులతో ఆమె ఫోన్‌లో

వివరాలు 2లో..

### చరిత్రలో తొలిసారి ట్రిలియన్ డాలర్లు దాటిన చైనా వాణిజ్య మిగులు

- అమెరికాకు భారీగా పడిపోయిన చైనా ఎగుమతులు
- యూరప్, ఆస్ట్రేలియాకు గణనీయంగా పెరిగిన ఎగుమతులు
- చైనాపై టారిఫ్‌లు విధించే అవకాశం ఉందని ఫ్రాన్స్ హెచ్చరిక



పెన్ పవర్ డెస్క్:అమెరికాతో వాణిజ్య యుద్ధం కొనసాగుతున్నప్పటికీ చైనా సరికొత్త చరిత్ర సృష్టించింది. ఆ దేశ వార్షిక వాణిజ్య మిగులు చరిత్రలో తొలిసారిగా 1 ట్రిలియన్ డాలర్ల మార్కును దాటింది. అమెరికాకు ఎగుమతులు భారీగా పడిపోయినప్పటికీ, ఇతర దేశాలకు రికార్డు స్థాయిలో ఉత్పత్తులను ఎగుమతి చేయడం ద్వారా చైనా

వివరాలు 2లో..

## ఎడిటర్ వ్యూ

# చంద్రబాబు బాటలోనే.. రేవంత్ రెడ్డి!

## గ్లోబల్ సమ్మిట్ పై ఆసక్తికర చర్చ

తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ విజయవంతం కావాలని ఏపీ సీఎం ముఖ్యమంత్రి చంద్రబాబు ఆకాంక్షించారు. ఈ సదస్సు తెలంగాణా రాష్ట్ర అభివృద్ధికి, పురోగతికి, ఆవిష్కరణలకు వేదిక కావాలని ఆకాంక్షిస్తున్నానని ఎక్స్ లో పోస్టు చేశారు. సీఎం చంద్రబాబు చేసిన పోస్టుపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా ప్రతిస్పందించారు. చంద్రబాబు ధన్యవాదాలు తెలిపారు. నిజానికి ఈ సమ్మిట్ కు చంద్రబాబు కూడా హాజరవుతారా? అనే చర్చ తొలుత జరిగింది. దేశంలోని మిగతా రాష్ట్రాల సీఎంలతోపాటు ఏపీ సీఎం చంద్రబాబుకు తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ కు ప్రభుత్వం ఆహ్వానం పంపింది. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి స్వయంగా చంద్రబాబును కలిసి ఆహ్వానం పలికారు. ఇద్దరు ముఖ్యమంత్రుల మధ్య ఉన్న సాన్నిహిత్యం కారణంగా చంద్రబాబు తెలంగాణ సమ్మిట్ కు హాజరవుతారా? అనే చర్చ జరిగింది. కానీ, ఆయన మాత్రం ట్విటర్ లో శుభాకాంక్షలు చెబుతూ, రాష్ట్ర అభివృద్ధిని కోరుకుంటున్నట్లు ట్వీట్ చేశారు. దీంతో ఆయన రావడం లేదని స్పష్టమైంది. ఇక సీఎం హోదాలో రేవంత్ రెడ్డి మొదటిసారిగా భారీ స్థాయిలో అంతర్జాతీయ ఆర్థిక సదస్సు నిర్వహిస్తున్నారు. ఇలాంటి సదస్సులు నిర్వహణ, వాటిలో పాల్గొనడం అంటే ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబే ముందుగా గుర్తుకు వస్తారు. ఆయన సీఎం అయ్యేక ముఖ్యమంత్రులు దావోస్ ఆర్థిక సదస్సుకు వెళ్లడం ప్రారంభమైందని పరిశీలకులు వ్యాఖ్యానిస్తున్నారు. గత నెలలో సీఐఐ భాగస్వామ్య సదస్సు నిర్వహించిన చంద్రబాబు మరోసారి తన బ్రాండ్ నిలబెట్టుకోగా, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి మాత్రం తొలిసారి చేసిన ప్రయత్నంలోనే ఆకట్టుకున్నారని అంటున్నారు. ఈ విషయంలో చంద్రబాబును మించిన స్థాయిలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏర్పాట్లు చేసిందని ప్రశంసలు అందుకుంటున్నారు. ఏపీలో చంద్రబాబు ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్నట్లే 2047 నాటికి తెలంగాణలోనూ 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ కోసం రేవంత్ రెడ్డి ప్రభుత్వం పనిచేస్తోందని ఈ సదస్సు ద్వారా వెల్లడైంది.

నిజానికి తెలుగు రాష్ట్రాల సీఎంలు అయిన చంద్రబాబు, రేవంత్ రెడ్డి ఎప్పుడూ మీడియా దృష్టిని ఆకర్షిస్తుంటారు. ఆ ఇద్దరి మధ్య బంధం రాజకీయానికి అతీతంగా వ్యాఖ్యానిస్తుంటారు. అందుకే ఆ ఇద్దరు ఎక్కడ కలిసినా, ఏ కార్యక్రమం చేసినా మీడియాలో ప్రత్యేక చర్చ జరుగుతుంది. ఇద్దరి మధ్య పోలికలు, తేడాలపై డిబేట్ జరుగుతుంటుంది. ఇప్పుడు తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ పైనా అదేరకమైన విశ్లేషణలు వినిపిస్తుండటం గమనార్హం. ఏపీతో పోల్చుకుంటే తెలంగాణ రాష్ట్రం ఆర్థికంగా పరిపుష్టి సాధించినా, ఇంకా మెరుగైన స్థితిలో ఉండాలనే ఆశయంతో గ్లోబల్ సమ్మిట్ నిర్వహిస్తోంది. మరోవైపు ఏపీ కూడా ప్రతి నెలా పెట్టుబడి ప్రోత్సాహక సమావేశాలు నిర్వహిస్తూ పెట్టుబడుల వేట సాగిస్తోంది. ఈ నేపథ్యంలో ఇరు రాష్ట్రాల మధ్య మంచి పోటీ నడుస్తోందని అంటున్నారు.

# రామ్మోహన్ నాయుడు రాజీనామా చేయాలి

ఇటీవల తలెత్తిన ఇండిగో విమానయాన సంక్షోభం నేపథ్యంలో కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడిపై వైసీపీ నేతలు తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పిస్తున్నారు. ఆయన అసమర్థత వల్లే దేశంలో విమాన సర్వీసులు కుప్పకూలాయని, అంతర్జాతీయంగా దేశ పరువు పోయిందని ఆరోపిస్తూ, మంత్రి పదవికి తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తున్నారు.

ఈ అంశంపై వైసీపీ సీనియర్ నేత, మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం మాట్లాడుతూ.. రామ్మోహన్ నాయుడి వైఫల్యం వల్లే దేశ చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా విమానాలు రద్దయ్యాయని ఆరోపించారు. "మంత్రి ముందస్తు సమన్వయం, సమీక్షలు చేయకపోవడం వల్లే ఇండిగో వంటి

సంస్థలు సంక్షోభంలో కూరుకుపోయాయి. ప్రయాణికులు ఎయిర్‌పోర్టుల్లో చిక్కుకుపోయి తీవ్ర ఇబ్బందులు పడ్డారు. దీనికి నైతిక బాధ్యత వహిస్తూ రామ్మోహన్ నాయుడు రాజీనామా చేయాలి. సమస్యపై స్పందించకుండా మీడియాకు ముఖం చాటేయడం సరికాదు" అని ఆయన డిమాండ్ చేశారు.

మరోవైపు, ఆముదాలవలస వైసీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ చింతాడ రవికుమార్ మరింత ఘాటుగా స్పందించారు. రామ్మోహన్ నాయుడును 'రీల్స్ మంత్రి'గా అభివర్ణించారు. "కారెక్కినప్పుడు, దిగినప్పుడు రీల్స్ చేయడంపై

ఉన్న శ్రద్ధ తన శాఖపై పెట్టి ఉంటే ఈ పరిస్థితి వచ్చేది కాదు. అహ్మదాబాద్‌లో విమానం కూలి 241 మంది మరణిస్తే, అక్కడికి కూడా వెళ్లి రీల్స్ చేస్తారంటూ ఆయన తీవ్రంగా విమర్శించారు. కేంద్రమంత్రిగా, ఎంపీగా శ్రీకాకుళం జిల్లాకు ఒక్క ప్రాజెక్టు అయినా తీసుకొచ్చారా? అని ప్రశ్నించారు. మిమ్మల్ని గెలిపించినందుకు జిల్లా ప్రజలు పశ్చాత్తాప పడుతున్నారు" అని రవికుమార్ అన్నారు.

## దొంగతనం చేసిన వ్యక్తే పశ్చాత్తాపం చెందుతుంటే...

# జగన్ ఇంకా వెనకేసుకొస్తున్నారు

తిరుమల పరకామణిలో దొంగతనం చేసిన వ్యక్తి పశ్చాత్తాపపడుతుంటే, దానిని మాజీ సీఎం జగన్ 'చిన్న తప్పు'గా అభివర్ణించి వెనకేసుకురావడం విడ్డూరంగా ఉందని రాష్ట్ర రవాణా, యువజన, క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తీవ్రంగా విమర్శించారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, పరకామణి కేసులో అసలు ఎవరిని రక్షించడానికి జగన్ ప్రయత్నిస్తున్నారని ప్రశ్నించారు. ఈ కేసు వెనుక పెద్ద కుట్ర దాగి ఉందని, ఫిర్యాదుదారుడైన సీఐ సతీష్ కుమార్ మరణంపై కూడా విచారణ కొనసాగుతోందని, త్వరలోనే అన్ని నిజాలు బయటకు వస్తాయని స్పష్టం చేశారు.

గతంలో చేసిన పాపాలే నేడు వైసీపీని వెంటాడుతున్నాయని, వాటి నుంచి బయటపడేందుకు జగన్ ఆపసోపాలు పడుతున్నారని రాంప్రసాద్ రెడ్డి ఎద్దేవా చేశారు. జీవితాంతం సీఎంగా ఉంటానని, తన ఫొటో ఇంట్లో పెట్టుకోమని చెప్పిన జగన్‌కు ప్రజలు ప్రతిపక్ష హోదా కూడా ఇవ్వలేదని గుర్తుచేశారు. అలాంటి వ్యక్తి, కూటమి ప్రభుత్వం చేస్తున్న మంచి పనులను విమర్శించడం సిగ్గుచేటని మండిపడ్డారు.

**గంజాయి, డ్రగ్స్ మాఫియాపై ఉక్కుపాదం**

జగన్ హయాంలో పదేళ్ల చిన్నారుల నుంచి వృద్ధుల వరకు గంజాయి, డ్రగ్స్‌కు బానిసలయ్యారని మంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. విశాఖకు చెందిన గంజాయి సరఫరాదారు పులగం కొండారెడ్డిని సైతం జగన్ సమర్థించడం దారుణమన్నారు.

"ఇంజినీరింగ్ విద్యార్థులకు, చిన్న పిల్లలకు డ్రగ్స్ సరఫరా చేసిన వాళ్లు కూడా జగన్ దృష్టిలో అమాయకులేనా? సొంత బాబాయ్‌ని చంపిన వారిని వెనకేసుకొచ్చిన చరిత్ర ఆయనది" అని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. యువత భవిష్యత్తు కోసం కూటమి ప్రభుత్వం 'ఈగల్' అనే ప్రత్యేక టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేసిందని, రౌడీషీటర్లు, డ్రగ్స్ సరఫరాదారులపై ఉక్కుపాదం మోపుతోందని తెలిపారు. లిక్కర్ స్కాంలో జగన్ పాత్ర ఉందని ఆరోపించిన ఆయన, ఈ కేసులో రాజ్ కసిరెడ్డి, చెవిరెడ్డి లాంటి వారు అరెస్టయ్యారని, ఎంతటి వారున్నా వదిలిపెట్టే ప్రసక్తే లేదని హెచ్చరించారు.

**'బ్రాండ్ సీబీఎన్'తో దూసుకెళుతున్న రాష్ట్రం**

జగన్ ఐదేళ్ల పాలనలో రాష్ట్ర బ్రాండ్ ఇమేజ్ దెబ్బతిని పరిశ్రమలు పారిపోయాయని,

నేడు 'బ్రాండ్ సీబీఎన్' నినాదంతో రాష్ట్రానికి పెట్టుబడులు క్యూ కడుతున్నాయని మంత్రి రాంప్రసాద్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ ల కృషితో రాష్ట్రం 2047 విజన్ లక్ష్యంగా పనిచేస్తోందన్నారు. ఇటీవల విశాఖలో జరిగిన సీఐఐ సదస్సే ఇందుకు నిదర్శనమని పేర్కొన్నారు.

"కడప స్టీల్ ప్లాంట్ కలను సాకారం చేస్తున్నాం. కర్నూలును డ్రోన్ సిటీగా అభివృద్ధి చేస్తున్నాం. ఓర్వకల్లు సెజ్‌లో రిలయన్స్ పెట్టుబడులు పెడుతోంది. కొప్పర్తి సెజ్‌ను రూ.1000-1500 కోట్లతో ఆధునికీకరిస్తున్నాం. వైసీపీ నాశనం చేసిన బ్రాండ్ ఇమేజ్‌ను కూటమి ప్రభుత్వం తిరిగి నిలబెడుతోంది" అని వివరించారు. అమరావతిలో అభివృద్ధి పనులు పరుగులు పెడుతున్నాయని, పోలవరం పనులను 70 శాతం పూర్తి చేశామని తెలిపారు. రాజకీయ ప్రమేయం లేకుండా విద్యావ్యవస్థలో సమూల మార్పులు తీసుకొస్తూ నాణ్యమైన యూనిఫాం, బ్యాగులు, భోజనం అందిస్తున్నామని, సంక్షేమ ఫలాలు ప్రతి ఒక్కరికీ చేరేలా చూస్తున్నామని మంత్రి రాంప్రసాద్ రెడ్డి స్పష్టం చేశారు.

# జాతీయ సగటును మించిన ఏపీ జీఎస్‌డీపీ...

- మొదటి పేజి తరువాయి

2019-24 మధ్య అది 10.32 శాతానికి పడిపోయిందని తెలిపారు. ఈ కారణంగా రాష్ట్రం సుమారు రూ.7 లక్షల కోట్ల జీఎస్‌డీపీని నష్టపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. అదే వృద్ధి కొనసాగి ఉంటే రాష్ట్రానికి అదనంగా రూ.76,195 కోట్ల ఆదాయం వచ్చి ఉండేదని విశ్లేషించారు.

తలసరి ఆదాయంలో కూడా ఈ వ్యత్యాసం స్పష్టంగా కనిపించిందని, 2018-19లో రూ.1,54,031గా ఉన్న తలసరి ఆదాయం 2023-24 నాటికి రూ.2,37,951కి మాత్రమే పెరిగిందని, కానీ తమ ప్రభుత్వం వచ్చిన ఆరు నెలల్లోనే దానిని రూ.2,66,240కి పెంచగలిగామని తెలిపారు. ఇది ప్రస్తుత జాతీయ తలసరి ఆదాయం రూ.2,05,324 కంటే ఎక్కువని గుర్తుచేశారు.

**భవిష్యత్ లక్ష్యాలు.. స్వర్ణాంధ్ర-2047**

ఈ ఆర్థిక సంవత్సరం తొలి అర్ధ సంవత్సరంలోనే రూ.7,58,270 కోట్ల జీఎస్‌డీపీ సాధించామని, వార్షిక లక్ష్యంలో ఇది 41 శాతమని చంద్రబాబు తెలిపారు. 2025-26 ఆర్థిక సంవత్సరం పూర్తయ్యే నాటికి రూ.18,65,704 కోట్ల జీఎస్‌డీపీతో 17.11 శాతం వృద్ధిరేటు సాధించడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు ప్రకటించారు.

2014-19 మధ్య సాధించిన 13.49 శాతం వృద్ధిరేటును కొనసాగించగలిగితే స్వర్ణాంధ్ర-2047 లక్ష్యం నాటికి రాష్ట్ర జీఎస్‌డీపీ రూ.292 లక్షల కోట్లకు, తలసరి ఆదాయం రూ.49 లక్షలకు చేరుకునే అవకాశం ఉందని ధీమా వ్యక్తం చేశారు. సుస్థిర ప్రగతితో రాష్ట్రాన్ని దేశంలోనే అగ్రగామిగా నిలపడమే తమ ప్రభుత్వ ధ్యేయమని చంద్రబాబు స్పష్టం చేశారు.

# కేంద్రమంత్రితో నాదెండ్ల భేటీ...

- మొదటి పేజి తరువాయి

కేంద్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి కొనియాడారు. రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్, ఆ శాఖ కమిషనర్ సౌరభ్ గౌర్‌తో కలిసి ఢిల్లీలో సోమవారం నాడు కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషితో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ప్రహ్లాద్ జోషి ఈ వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో ధాన్యం కొనుగోలు, ప్రజా పంపిణీ వ్యవస్థలో చేపడుతున్న సంస్కరణలను మనోహర్ ఈ సందర్భంగా కేంద్రమంత్రికి వివరించారు.

2025-26 ఖరీఫ్ సీజన్‌కు గాను ఏపీకి 51 లక్షల మెట్రిక్ టన్నుల వరి సేకరణ లక్ష్యాన్ని కేంద్రం నిర్దేశించగా, ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం ఆ దిశగా వేగంగా అడుగులు వేస్తోంది. కేవలం 25 రోజుల వ్యవధిలోనే 2.69 లక్షల మంది రైతుల నుంచి 17.37 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించామని, రోజువారీ సేకరణ 90,000 మెట్రిక్ టన్నులకు చేరిందని మంత్రి మనోహర్ తెలిపారు.

రెవెన్యూ, వ్యవసాయ శాఖల సమన్వయంతో రైతుల ముంగిటకే వెళ్లి ధాన్యం కొనుగోలు చేస్తున్నామని, వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా 24 గంటల్లోనే డబ్బులు వారి ఖాతాల్లో జమ చేస్తున్నామని వివరించారు. ఇందుకోసం 7.87 కోట్ల గోనె సంచులను సిద్ధం చేసినట్లు పేర్కొన్నారు.

ఏపీ ప్రభుత్వ పనితీరును అభినందించిన కేంద్రమంత్రి ప్రహ్లాద్ జోషి, పలు కీలక అంశాలకు ఆమోదం తెలిపారు. సీఎంఆర్ డెలివరీలను మరింత సులభతరం చేసేందుకు వీలుగా ఎఫ్‌సీఐ నుంచి అదనపు నిల్వలకు అనుమతి ఇచ్చారు. అంతేకాకుండా, రాష్ట్ర ప్రజల కోసం జనవరి నుంచి అదనంగా గోధుమలు, రాగులు కేటాయించడానికి అంగీకరించారు. ఇప్పటికే ఉత్తరాంధ్ర జిల్లాల్లో ఆగస్టు నుంచి 16,000 మెట్రిక్ టన్నుల రాగులను పంపిణీ చేస్తున్నామని, జనవరి 1 నుంచి రాష్ట్రవ్యాప్తంగా రాగులు, గోధుమ పిండి అందిస్తామని మనోహర్ తెలిపారు.

టెక్నాలజీ వినియోగంలో ఏపీ ముందంజ

మధ్యాహ్న భోజన పథకం (%వీణవీ%) బియ్యం సరఫరాలో పూర్తి పారదర్శకత కోసం క్యూఆర్ కోడ్ ఆధారిత బ్యాగ్ ట్రాకింగ్ వ్యవస్థను అమలు చేసిన దేశంలోనే మొట్టమొదటి రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ నిలిచిందని మంత్రి మనోహర్ కేంద్రానికి నివేదిక అందించారు. ఈ విధానం ద్వారా రైతు, మిల్లర్, గోడౌన్ల నుంచి ప్రతి బస్తాను ట్రేస్ చేసే అవకాశం ఉందని వివరించారు. ఇదే విధానాన్ని జనవరి నుంచి ప్రజా పంపిణీ వ్యవస్థ (పీడీఎస్) బియ్యానికి కూడా అమలు చేస్తామని స్పష్టం చేశారు.

రైతులు ఎట్టి పరిస్థితుల్లోనూ దళారులను నమ్మి ధాన్యాన్ని అమ్ముకోవద్దని, ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలనే సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. అరటి వంటి కొన్ని పంటలకు ఊహించని దిగుబడి రావడం వంటి సమస్యలపై ముఖ్యమంత్రి నేతృత్వంలో మంత్రులతో ఒక సబ్ కమిటీని ఏర్పాటు చేశామని, పొగాకు, మామిడి, పత్తి రైతులను ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకుందని మనోహర్ పేర్కొన్నారు. పెట్టుబడులను ఆకర్షించేందుకు భూ కేటాయింపులు కూడా కీలకమని ఆయన అభిప్రాయపడ్డారు.

## చరిత్రలో తొలిసారి ట్రిలియన్ డాలర్లు దాటిన చైనా వాణిజ్య మిగులు

- మొదటి పేజి తరువాయి

ఈ ఘనత సాధించింది. చైనా జనరల్ అడ్మినిస్ట్రేషన్ ఆఫ్ కస్టమ్స్ ఈరోజు విడుదల చేసిన గణాంకాల ప్రకారం, ఈ ఏడాది తొలి 11 నెలల్లో చైనా వాణిజ్య మిగులు 1.08 ట్రిలియన్ డాలర్లకు చేరుకుంది. ఒక్క నవంబర్‌లోనే ఎగుమతులు గతేడాదితో పోలిస్తే 5.9 శాతం పెరిగాయి. ఇదే సమయంలో అమెరికాకు ఎగుమతులు 28.6 శాతం తగ్గి 33.8 బిలియన్ డాలర్లకు పరిమితమయ్యాయి. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ రెండోసారి అధికారంలోకి వచ్చాక విధించిన భారీ టారిఫ్‌లతో అమెరికా మార్కెట్‌కు గండిపడింది. అయితే, చైనా ఎగుమతిదారులు యూరోపియన్ యూనియన్, ఆస్ట్రేలియా, ఆగ్నేయాసియా దేశాలపై దృష్టి సారించి ఈ నష్టాన్ని అధిగమించారు. నవంబర్‌లో యూరోపియన్ యూనియన్‌కు ఎగుమతులు 14.8 శాతం పెరగగా, ఆస్ట్రేలియాకు 35.8 శాతం వృద్ధి నమోదైంది. అయితే, చైనా భారీ వాణిజ్య మిగులుపై పశ్చిమ దేశాల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. ఈ వాణిజ్య అసమతుల్యతను సరిదిద్దకపోతే అమెరికా బాటలోనే యూరప్ కూడా టారిఫ్‌లు విధించాల్సి వస్తుందని ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మేక్రాన్ తాజాగా చైనాను హెచ్చరించారు. మరోవైపు, చైనాలో ఆస్తి రంగ సంక్షోభం, బలహీనమైన దేశీయ డిమాండ్ కారణంగా ఆర్థిక వ్యవస్థ ఇబ్బందులు ఎదుర్కొంటోంది. ఈ నేపథ్యంలో పెరిగిన ఎగుమతులు దేశ ఆర్థిక వ్యవస్థకు కీలకంగా మారాయి.

## ఇండిగో సంక్షోభానికి ఆ సంస్థలోని అంతర్గత సమస్యలే కారణం

- మొదటి పేజి తరువాయి

పరిమితులు విధించిందని, ధరలను నిరంతరం పర్యవేక్షిస్తున్నామని సభకు హామీ ఇచ్చారు. అయితే, మంత్రి రామ్మోహన్ నాయుడు ఇచ్చిన సమాధానంతో విపక్ష ఎంపీలు అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రభుత్వ వైఫల్యం కూడా ఉందని ఆరోపిస్తూ సభ నుంచి వాకౌట్ చేశారు. ఈ గందరగోళం మధ్య సభను మధ్యాహ్నం 2 గంటల వరకు వాయిదా వేశారు. ప్రస్తుతం సమావేశాలు కొనసాగుతున్నాయి.

# ఇండిగో ప్రయాణికులకు రూ.827 కోట్ల రిఫండ్

- మొదటి పేజి తరువాయి

డిసెంబర్ 15 లోగా చెల్లింపులు జరుపుతామని వెల్లడించింది. ఇండిగో విమాన సర్వీసుల్లో అంతరాయం వల్ల నవంబర్ 21 నుంచి డిసెంబార్ 1 వరకు 9,55,591 టిక్కెట్లు రద్దయినట్లు పౌర విమానయాన శాఖ తెలిపింది. వీటి విలువలో రూ.827 కోట్లు రిఫండ్ చేసినట్లు పేర్కొంది. డిసెంబర్ 1 నుంచి 7 వరకు 5,86,705 టిక్కెట్లు రద్దు కాగా, రూ.570 కోట్లు ప్రయాణికులకు అందినట్లు ఒక ప్రకటనలో తెలిపింది.

విమానాల సర్వీసుల రద్దు వల్ల వివిధ విమానాశ్రయాల్లో దాదాపు 9,000 బ్యాకేజీలు నిలిచిపోయినట్లు మంత్రిత్వ శాఖ వెల్లడించింది. వాటిలో 4,500 బ్యాగులను ఇప్పటికే ప్రయాణికులకు అందజేసినట్లు తెలిపింది. వచ్చే 36 గంటల్లో మిగిలిన వాటిని డెలివరీ చేసేందుకు ఇండిగో ఏర్పాటు చేస్తోంది. సోమవారం మొత్తం 500 సర్వీసులు రద్దయ్యాయని వెల్లడించింది. ఇదిలా ఉండగా, సర్వీసుల పునరుద్ధరణను ఎప్పటికప్పుడు పర్యవేక్షించేందుకు తమ మాతృసంస్థ ఇంటర్ గ్లోబ్ ఏవియేషన్ ప్రత్యేకంగా ఒక క్రైసిస్ మేనేజ్‌మెంట్ గ్రూప్‌ను ఏర్పాటు చేసినట్లు ఇండిగో తెలిపింది. డిసెంబర్ 4న జరిగిన బోర్డు సమావేశంలో దీని ఏర్పాటుపై నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించింది.

## తిరుపతి ఘటనపై హోంమంత్రి అనిత సీరియస్..

### దర్యాప్తు కోసం ఒడిశాకు ప్రత్యేక బృందం

- మొదటి పేజి తరువాయి

మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. ఈ ఘటనలో నిందితులు ఎంతటివారైనా ఉపేక్షించేది లేదని, కఠిన చర్యలు తీసుకుంటామని ఆమె స్పష్టం చేశారు. ఫిర్యాదు అందిన వెంటనే పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారని హోంమంత్రి తెలిపారు. తిరుపతి ఎస్పీ స్వయంగా ఈ కేసును పర్యవేక్షిస్తున్నారని చెప్పారు. ప్రాథమిక దర్యాప్తులో భాగంగా సాక్ష్యాధారాలు, ఇతర కీలక సమాచారం సేకరించేందుకు ఒక ప్రత్యేక పోలీసు బృందాన్ని ఒడిశాకు పంపినట్లు అనిత వెల్లడించారు. బాధితురాలికి న్యాయం చేయడమే ప్రభుత్వ ప్రథమ కర్తవ్యమని మంత్రి అనిత పునరుద్ఘాటించారు. మహిళల భద్రతకు తమ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని, ఇలాంటి దారుణాలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని ఆమె హెచ్చరించారు. ఈ కేసు దర్యాప్తును వేగవంతం చేసి, బాధితురాలికి త్వరితగతిన న్యాయం జరిగేలా చూడాలని పోలీసు అధికారులను హోంమంత్రి ఆదేశించారు.

## మావోయిస్టులకు భారీ ఎదురుదెబ్బ.. రూ.3 కోట్ల రివార్డున్న కమాండర్ లొంగుబాటు

- మొదటి పేజి తరువాయి

11 మంది మావోయిస్టులు పోలీ సుల ఎదుట లొంగిపోయారు. లొంగిపోయిన వారిలో మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యుడు, రూ.3 కోట్ల రివార్డు ఉన్న కీలక నేత రాంధేర్ కూడా ఉండటం గమనార్హం. రాంధేర్ చాలాకాలంగా ఎంఎంసీ (మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్) జోన్‌లో అత్యంత క్రియాశీలకంగా వ్యవహరిస్తున్నారు. గతంలో మిళింద్ తెల్తుంబే మరణించిన తర్వాత ఆయన ఎంఎంసీ బాధ్యతలను స్వీకరించారు. ఈ జోన్‌లో పార్టీ కార్యకలాపాలను పర్యవేక్షిస్తున్న రాంధేర్ లొంగుబాటును పోలీసులు కీలక విజయంగా పరిగణిస్తున్నారు.

తాజాగా రాంధేర్ లొంగుబాటుతో మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల సరిహద్దు ప్రాంతాలు దాదాపుగా నక్సల్స్ రహితంగా మారాయని అధికారులు భావిస్తున్నారు. ఇది భద్రతా బలగాలకు వ్యూహాత్మకంగా ఎంతో మేలు చేస్తుందని విశ్లేషిస్తున్నారు. ఇటీవలి కాలంలో వివిధ రాష్ట్రాల్లో మావోయిస్టులు పెద్ద సంఖ్యలో లొంగిపోతున్న విషయం తెలిసిందే.

## జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్ కు కలెక్టర్ షణ్మోహన్ మర్యాదపూర్వక ఆహ్వానం



**కాకినాడ, పెన్ పవర్,డిసెంబర్8:**కాకినాడ నూతన జాయింట్ కలెక్టర్‌గా శనివారం బాధ్యతలు స్వీకరించిన అపూర్వ భరత్ సోమవారం కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ షణ్మోహన్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు.


# పెన్ పవర్
## ఉభయ గోదావరి
కాకినాడ । డా॥ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ । తూర్పు గోదావరి । పశ్చిమ గోదావరి । ఏలూరు


## ఎస్సీ బాలుర వసతి గృహం ఆకస్మిక తనికీ చేసిన ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్



**రాజమహేంద్రవరం , పెన్ పవర్, డిసెంబర్ 8:** ప్రభుత్వ వసతి గృహాల్లోని విద్యార్థులకు కల్పించే సౌకర్యాలు విషయంలో ఏమైనా తేడాలు చేసినా... భోజనాలు సమయానికి పెట్టకపోయినా తగిన చర్యలు తీసుకుంటామని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ హెచ్చరించారు. పైన పేర్కొన్న అంశాల్లో ఫిర్యాదులు వస్తున్నాయని, తీరు మారకుంటే తగిన యాక్షన్ తీసుకుంటామన్నారు. రాజమండ్రిలో ఆర్ట్స్ కళాశాల పక్కన ఉన్న నెంబర్%-%1 ఎస్సీ వసతి గృహాన్ని ఆయన టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కాశీ నవీన్ కుమార్, బీసీ నాయకులు బుడ్డిగ రవి తదితరులతో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఉదయం 10 గంటలకు టిఫిన్.. మధ్యాహ్నం రెండు గంటల తర్వాత భోజనం పెడుతున్నారన్న విషయాన్ని తెలుసుకున్న ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు సదరు వసతి గృహాన్ని తనిఖీ చేసి సమయానికి భోజనం ఎందుకు పెట్టట్లేదంటూ వార్డెన్ ని నిలదీశారు. తీరు మారకపోతే చర్యలు తప్పవంటూ హెచ్చరించారు. అదనంగా 2 ప్లస్ 2 స్టాఫ్‌ను ఇచ్చినప్పుడు విద్యార్థులకు సమయానికి టిఫిన్, భోజనాలు పెట్టడానికి ఎందుకు ఆలస్యం అవుతోందంటూ ప్రశ్నించారు. కాగా స్టాఫ్ ఎవరూ లేకపోతే తానే దగ్గరుండి విద్యార్థులకు భోజనాలు వడ్డించడం జరుగుతోందని వివరణ ఇచ్చారు. కొంతమంది స్టాఫ్ మాటవినడం లేదంటూ వార్డన్ ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై ఆయన స్పందిస్తూ మాట వినని స్టాఫ్ ఎవరైనా ఉంటే వారి వివరాలు తన దృష్టికి తీసుకువస్తే తగిన చర్యలు తీసుకుంటామన్నారు. ప్రభుత్వానికి చెడ్డపేరు వచ్చేలా ఎవరూ ప్రవర్తించినా ఉపేక్షించేది లేదన్నారు. ఏమైనా సమస్యలు ఉంటే వాటిని తన దృష్టికి తీసుకురావాలని, వాటి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. అలాగే ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ సదరు వసతి గృహంలోని విద్యార్థులతో మాట్లాడారు. మెనూ ప్రకారం భోజనంలో ఎగ్ వేయడం లేదని, రోజు టిఫిన్, మధ్యాహ్నం భోజనం, సాయంత్రం డిన్నర్ సమయపాలన లేకుండా పెడుతున్నారంటు విద్యార్థులు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. భోజనం కూడా రుచి ఉండట్లేదంటూ వాపోయారు. విద్యార్థుల విన్నపాలపై స్పందించిన ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ తమ పార్టీ నాయకుల నిత్యం వసతి గృహాన్ని పర్యవేక్షిస్తుంటారని, ఎలాంటి సమస్య ఉన్నా వారికి తెలపాలని సూచించారు. నగరంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలకు చెందిన బాలురు, బాలికల వసతి గృహాలు ఉన్నాయని, ఆయా వసతి గృహాల్లో మెనూ ప్రకారం టిఫిన్, మధ్యాహ్నం, రాత్రి భోజనాలు పెట్టకపోయినా వెంటనే తమ దృష్టిలో పెట్టాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థులు ఆనందంగా ఉండాలి... కడుపు నిండా తినాలని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ ఆకాంక్షించారు.

## గ్రామాల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధికి కూటమి కట్టుబాటు

- ★ రూ. 85 లక్షలతో రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన
- ★ కోలంకలో పలు పథకాలు ప్రారంభించిన మంత్రి సుభాష్

**కాజులూరు, పెన్ పవర్,డిసెంబర్ 8:**దేశ అభివృద్ధికి పునాది గ్రామాలేనని, వాటిలో మౌలిక వసతుల కల్పనకు కూటమి ప్రభుత్వం కృతనిశ్చయంతో పనిచేస్తోందని రాష్ట్ర కార్మికశాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. కాజులూరు మండలం కోలంక గ్రామంలో సోమవారం పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఆయన శ్రీకారం చుట్టారు.గ్రామాల పరిశుభ్రత, పారిశుధ్యాన్ని మెరుగుపర్చేందుకు స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ ద్వారా మంజూరైన 5 ట్రాక్టర్లు,ట్రక్కులను మంత్రి స్వయంగా ప్రారంభించి కోలంక,శీల,మంజేరు, కుయ్యేరు,దుగ్గుదూరు గ్రామ పంచాయతీలకు అందజేశారు.రామచంద్ర పురం నియోజకవర్గ అభివృద్ధి కోసం కృషి కొనసాగుతుందని, త్వరలో మరిన్ని నిధులు మంజూరు కానున్నాయని మంత్రి తెలిపారు.

**రూ. 85 లక్షలతో రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన**

కోలంక గ్రామంలో ఆర్ అండ్ బి విభాగం ఆధ్వర్యంలో రూ. 85 లక్షల వ్యయంతో నిర్మించనున్న సీసీ, బీటీ రహదారి పనులకు మంత్రి సుభాష్ శంకుస్థాపన చేశారు. అలాగే గ్రామంలో రూ. 8 లక్షలతో నిర్మించిన త్రాగునీటి పైపులైను, పంపు హౌస్, రూ. 2.80 లక్షలతో ఏర్పాటు చేసిన త్రీఫేస్ ట్రాన్స్ఫార్మర్‌ను ప్రారంభించారు.కార్యక్రమంలో జనసేన ఇన్చార్జ్ పోలిశెట్టి చంద్రశేఖర్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి జె. రాంబాబు,డిప్యూటీ ఎంపీడీవోలు చక్రపాణి, ఎం.సత్యనారాయణమూర్తి, మండల టిడిపి అధ్యక్షుడు చవ్వా కుల నారాయణమూర్తి (డాక్టర్ బాబు), జనసేన అధ్యక్షుడు బొండా వెంకన్న, సర్పంచ్ గుబ్బల మౌనిక నాగరాజు, సెక్రటరీ ఎస్. చంద్రశేఖర్, ఏపీవో బి.వెంకటలక్ష్మి, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ పద్మరూప, ఆర్ అండ్ బి ఏఈ ప్రసన్న, ఎలక్ట్రికల్ ఏఈ వీరెడ్డి, టీడీపీ సీనియర్ నేత చుండ్రు వీర్రాజు చౌదరి, వనుం వీరబ్రహ్మం, పేపకాయల బాబ్జి, దంతులూరి వంశీ,దాట్ల బుచ్చిబాబు, మేడిశెట్టి వీర వెంకట సత్యనారాయణ, డీసీ విజయ గోపాల్ రాజు, వంశీ రాజు, బొండా రామకృష్ణ, కోలంక సొసైటీ అధ్యక్షులు బొండా నరసింహ నాయుడు,కోట తాతబ్బాయి,బుచ్చిరాజు, లకాని కృష్ణ చైతన్య, కూనపురెడ్డి శివకృష్ణ,శీల సర్పంచ్ కోమలి వెంకటరమణ, దడాల నాగార్జున,రెడ్డి శేషారావు, నక్క శ్రీను,దుగ్గుదుర్రు కార్యదర్శి కె.అనంతలక్ష్మి,తదితరులు పాల్గొన్నారు.



## బిజెపి రాష్ట్ర ఓబిసి మోర్చ ఉపాధ్యక్షుడిగా పైల నియామకం.



**ఏలేశ్వరం, పెన్ పవర్, డిసెంబర్ 8:** బిజెపి రాష్ట్ర ఓబిసి మోర్చ ఉపాధ్యక్షుడిగా ఏలేశ్వరం కు చెందిన మహిళ సుభాష్ చంద్రబోస్ కు నియామక పత్రం సోమవారం అందించారు.బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పి.వి.ఎన్ మాధవ్ సూచనలు మేరకు రాష్ట్ర భారతీయ జనతా పార్టీ ఓ బి సి మోర్చా అధ్యక్షులు రొంగల గోపి శ్రీనివాస్ నియామక పత్రాన్ని పైలబోసుకు అందజేశారు.ఈ నియామక పత్రం అందించడం పట్ల భారతీయ జనతా పార్టీ కాకినాడ జిల్లా ఓబీసీ వివిధ అనుబంధ సంఘాలు నాయకులు భారతీయ జనతా పార్టీ, శ్రేణులు పైలసుభాష్ చంద్రబోస్ కు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా బోస్ మాట్లాడుతూ రాబోయే రోజుల్లో స్థానిక సంస్థల , ఎన్నికలలో 2029లో పార్టీ బలోపేతానికి ఓబీసీ నాయకులమైన మేము పార్టీ అభివృద్ధికి , అహర్నిశలు పార్టీకి కృషి చేస్తానని అన్నారు. భారతీయ జనతా పార్టీ కాకినాడ జిల్లా అధ్యక్షుడు ,ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు పూర్వాధ్యక్షులు చిలుకూరి రామ్ కుమార్, జిల్లా వైస్ ప్రెసిడెంట్ ఉమ్మిడి వెంకట్రావు, సీనియర్ నాయకులు సింగిలిదేవి సత్తిరాజు, బిజెపి నాయకులు పైల అయ్యప్ప, ఊటా వీరబాబు, సోము సత్తిబాబు, రౌతులపూడి మండల అధ్యక్షులు లవుడు శ్రీను, కూరాకుల రాజా, చిట్రా పాపారావు, పతివాడ వెంకటేశ్వరరావు,బండారు సూరిబాబు, ఊటా శ్రీను, బాలిపల్లి చక్రి, ఏలేశ్వరం మండలం యువ నాయకుడు గరికి నాగు, తదితరులు పైలబోసుకు శుభాకాంక్షలు తెలియజేశారు.



## ఆంధ్రప్రదేశ్‌లో 16,053 సూక్ష్మ పరిశ్రమలు

- ★ రూ. 614 కోట్ల సబ్సిడీతో 1.28 లక్షల ఉద్యోగాలు
- ★ ఎంపీ సానా సతీష్ ప్రశ్నకు కేంద్రం సమాధానం

**కాకినాడ/న్యూఢిల్లీ, పెన్ పవర్,డిసెంబర్ 8:**ఆంధ్రప్రదేశ్‌లో ఉపాధి అవకాశాలు, గ్రామీణ మరియు పట్టణ యువత స్వయం ఉపాధి అంశాలపై రాజ్యసభలో ఎంపీ సానా సతీష్ బాబు అడిగిన ప్రశ్నకు కేంద్ర ప్రభుత్వం కీలక వివరాలు వెల్లడించింది. ప్రధాన మంత్రి ఉపాధి సృష్టి కార్యక్రమం గత ఐదేళ్ల అమలు వివరాలను ఎంపీ అడగడంతో, కేంద్ర సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల శాఖ సహాయ మంత్రి సుశ్రీ శోభా కరంద్లాజే సమాధానం ఇచ్చారు. 2020 నుంచి 2025 నవంబర్ వరకు ఆంధ్రప్రదేశ్‌కు రూ. 614 కోట్ల మార్జిన్ మనీ సబ్సిడీ విడుదల చేసినట్లు మంత్రి తెలిపారు. ఈ కాలంలో రాష్ట్రవ్యాప్తంగా 16,053 సూక్ష్మ పరిశ్రమలు నెలకొనగా, వాటి ద్వారా సుమారు 1.28 లక్షలమందికు ఉపాధి లభించినట్లు వెల్లడించారు. పీఎంఈ జీపీ కేంద్ర పథకమైనందున రాష్ట్రాలకలా బడ్జెట్ కేటాయింపులు లేకుండా, డిమాండ్ ఆధారంగా నిధులు విడుదల చేస్తామని ఆమె స్పష్టం చేశారు.పథకం ద్వారా గ్రామీణ ప్రాంతాలకే అధిక ప్రాధాన్యం లభించిందని, ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, మహిళా లబ్ధిదారులకు గణనీయమైన వాటా ఉన్నట్లు వెల్లడించారు. తయారీతో పాటు సేవల రంగంలో కూడా పెద్ద సంఖ్యలో యూనిట్లు ఏర్పడ్డాయని తెలిపారు.కాకినాడ జిల్లాకు సంబంధించి ఎంపీ ప్రశ్నించిన విషయంపై స్పందిస్తూ, జిల్లా ఏర్పాటైన 2022%-%23 నుండి ఇప్పటి వరకు 319 సూక్ష్మ పరిశ్రమలు పీఎంఈ జిపి కింద లబ్ధి పొందినట్లు మంత్రి వివరించారు. ఇవి తయారీ మరియు సేవల రంగాలకు చెందినవని తెలిపారు.ఈ ప్రశ్న ద్వారా ఆంధ్రప్రదేశ్ యువత ఉపాధి, గ్రామీణ పారిశ్రామిక అభివృద్ధి, పారదర్శక పాలన పట్ల ఎంపీ సానా సతీష్ బాబు నిబద్ధత మరొకసారి బయటపడినట్లు పరిశీలకులు అభిప్రాయపడుతున్నారు.

## నవోదయ ప్రవేశపరీక్షకు ఏర్పాట్లు పూర్తి




**పెద్దాపురం, పెన్ పవర్, డిసెంబర్ 8 :** పెద్దాపురం జవహర్ నవోదయ విద్యాలయ 2026-27 విద్యా సంవత్సరానికి 6వ తరగతి ప్రవేశ పరీక్షకు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా నుంచి 7140 మంది విద్యార్థులు హాజరుకానున్నట్లు విద్యాలయ ప్రిన్సిపాల్ బి. సీతాలక్ష్మి తెలిపారు. ఈ ప్రవేశ పరీక్ష ఈ నెల 13న జిల్లావ్యాప్తంగా 32 పరీక్ష కేంద్రాలలో నిర్వహించనున్నట్లు తెలిపారు. అభ్యర్థులు తమ హాల్ టికెట్లను ఆన్ లైన్ లో నవోదయ వెబ్ సైట్ ద్వారా డౌన్ లోడ్ చేసుకోవలసి ఉంటుందని, హాల్ టికెట్ డౌన్ లోడ్ చేసే సమయంలో అభ్యర్థి రిజిస్ట్రేషన్ నంబరును యూజర్ ఐడి గాను, అభ్యర్థి యొక్క పుట్టిన తేదీని పాస్ వర్డ్ గాను వినియోగించుకోవాలని సూచించారు. మరిన్ని వివరాల కోసం 9849926565, 9704248269, 9100678034, 9440554832 ఫోన్ నెంబర్లలో సంప్రదించాలని ప్రిన్సిపాల్ తెలిపారు.

## క్షేత్ర స్థాయిలో పిజిఆర్ఎస్ నిర్వహణపై ప్రజల్లో అవగాహన కల్పించాలి

### కలెక్టర్ కీర్తి చేకూరి



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, డిసెంబర్ 8**

కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన పీజీఆర్ఎస్ కార్యక్రమంలో మొత్తం 213 అర్జీలు స్వీకరించినట్టు జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి తెలిపారు. రెవెన్యూ, సర్వే సంబంధిత అర్జీలు అత్యధికంగా వచ్చాయని పేర్కొన్నారు. ప్రజలు క్షేత్ర స్థాయిలో అర్జీలు సమర్పించేందుకు మరింత అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని అన్నారు. గ్రీవెన్స్‌లో అందిన అర్జీలను శాఖాధిపతులు పర్యవేక్షణ లో పెండింగ్ లేకుండా పరిష్కరించాలని ఆదేశించారు.ధాన్యం సేకరణ విషయంలో రైతులకు ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ దృష్టి సారించారు. తేమ శాతం పేరిట రైతులకు నష్టం కలగకుండా పరిశీలించాలని సూచించారు. యూరియా సరఫరా పుష్కలంగా అందుబాటులో ఉన్నందున రైతులకు సరైన సమాచారం ఇవ్వాలని రైతు సంక్షేమంపై అధికారులు చురుకుగా వ్యవహరించాలని సూచించారు. ముఖ్యమంత్రి పర్యటనలో అందిన ప్రజా అర్జీలను వేగంగా పరిష్కరించడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు.సంక్షేమ వసతి గృహాల్లో పారిశుద్ధ్యం మెరుగు పరచాలని, ఎంపీడీవోలు మరియు మున్సిపల్ కమిషనర్లు హాస్టళ్లను ప్రత్యక్షంగా పరిశీలించి నివేదికలు ఇవ్వాలని కలెక్టర్ ఆదేశించారు. రెవెన్యూ, పంచాయతీ రాజ్, ఆహార ఒ పౌర సరఫరాలు, పోలీసు హోం వంటి శాఖలకి చెందిన అర్జీలు ఎక్కువగా వస్తున్నట్లు తెలిపారు. భూసంబంధిత సమస్యలు, రేషన్ సరఫరా, రోడ్లు, శానిటేషన్ వంటి అంశాలపై ప్రజలు ఎక్కువగా ఫిర్యాదులు చేశారనీ, ఆయా శాఖలు ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు.

**శాఖల వారీగా అర్జీల వివరాలు:**

సోమవారం కలెక్టరేట్‌లో స్వీకరించిన 213 అర్జీలలో రెవెన్యూ శాఖకు అత్యధికంగా 105 అర్జీలు అందగా, పంచాయతీ రాజ్ ఒ గ్రామీణాభివృద్ధి శాఖకు 49, హోం శాఖకు 18, వినియోగదారుల వ్యవహారాలు-ఆహార ఒ పౌర సరఫరాలకు 22, మున్సిపల్ పరిపాలనకు 7 అర్జీలు వచ్చాయి. వ్యవసాయం 5, పాఠశాల విద్య 4, ఎనర్జీ 3, హౌసింగ్ 2, నీటి వనరులు 2 అర్జీలు అందాయి. ఇతర శాఖలుపరిశ్రమలు, మహిళ %ఒ% శిశు సంక్షేమం, అటవీ, జంతు సంరక్షణ తదితర శాఖలకు తక్కువ సంఖ్యలో అర్జీలు వచ్చి, మొత్తం 213 గ్రీవెన్స్‌లు నమోదు అయ్యాయి: కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ వై. మేఘా స్వరూప్, డిఆర్వో టీ. సీతారామ మూర్తి, ఎస్డిసి ఎస్. భాస్కర్ రెడ్డి, పి. భాగ్యలక్ష్మీ, సీపీవో జాయింట్ డైరెక్టర్ ఎల్. అప్పల కొండ, డీఎస్పీ విద్య తదితరులు పాల్గొన్నారు.



# బాధితుల సమస్యలకు సత్వర న్యాయం అందించడమే లక్ష్యం: జిల్లా ఎస్.పి శ్రీ రాహుల్ మీనా

**అమలాపురంరూరల్, పెన్ పవర్, డిసెంబర్ 08**: డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీజిల్లాప్రజల సమస్యలను పరిష్కరించే దిశగా, సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయం (%ఞూా%) నందు "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (ా+=ా ) కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్.పి శ్రీ రాహుల్ మీనా, జిల్లా అడిషనల్ ఎస్.పి శ్రీ ఏ.వి.ఆర్.పి.బి ప్రసాద్ తో కలిసి పాల్గొన్నారు.లి

అర్జీల స్వీకరణ: జిల్లా నలుమూలల నుండి వచ్చిన బాధితులు తమ సమస్యలను ఎస్.పి దృష్టికితీసుకువచ్చారు. ఎస్.పి శ్రీ రాహుల్ మీనా ప్రతిఅర్జీదారునితో ముఖాముఖిగా మాట్లాడి, వారి సమస్యలను సానుకూలంగా, క్షుణ్ణంగా అడిగి తెలుసుకున్నారు.

ఈ కార్యక్రమంలో 36 ఫిర్యాదులు వచ్చాయి.ప్రధానంగా భూ తగాదాలు, కుటుంబ కలహాలు, ఆస్తి వివాదాలు మరియు సివిల్ తగాదాలకు సంబంధించిన ఫిర్యాదులు ఎక్కువగా వచ్చాయి.

స్వీకరించిన ఫిర్యాదులను తక్షణమే సంబంధిత పోలీస్ స్టేషన్లకు సిఫార్సు చేశారు. బాధితుల ఫిర్యాదులపై వెంటనే స్పందించి, క్షేత్రస్థాయిలో నిష్పక్షపాతంగా విచారణ జరపాలని అధికారులను ఆదేశించారు. చట్టపరిధిలో బాధితులకు త్వరితగతిన న్యాయం జరిగేలా చూడాలని, పెండింగ్ లో ఉన్న అర్జీలను నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని సూచించారు.

భరోసా: ప్రజలకు పోలీసు వ్యవస్థపై నమ్మకం కలిగించేలా, ప్రతి ఫిర్యాదును పారదర్శకంగా పరిష్కరిస్తామని ఎస్.పి గారు



బాధితులకు భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్.పి శ్రీ రాహుల్ మీనా , అడిషనల్ ఎస్.పి శ్రీ ఏ వి ఆర్ పి బి ప్రసాద్ తో పాటు పోలీస్ కార్యాలయ సిబ్బంది మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## క్రీడల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కృషి

* శాప్ డైరెక్టర్ జగదీశ్వరి



**గోపాలపురం/పోలవరం, పెన్ పవర్, డిసెంబర్ 8.**
రాష్ట్రంలో క్రీడాభివృద్ధికి కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నదని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి అన్నారు. అరకు గిరిజన క్రీడా పాఠశాలను ఆమె సందర్శించారు. విద్యార్థులతో మాట్లాడి అక్కడ వసతులు, ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలు, సమస్యలను నేరుగా అడిగి తెలుసుకున్నారు. అనంతం రికార్డులు తనిఖీ చేశారు. క్రీడా వస్తువులు పరిశీలించారు. ఈ సందర్భంగా జగదీశ్వరి మాట్లాడుతూ క్రీడాకారులు క్రీడల్లో రాణిస్తూ లక్ష్యాలను చేదించాలన్నారు. ఎంతో మంది క్రీడాకారులు వివిధ క్రీడల్లో రాణించి అత్యుత్తమ ఫలితాలు సాధించి నేడు ఎంతో ఉన్నతమైన స్థితిలో ఉన్నారన్నారు. అటువంటి వారిని ఆదర్శంగా తీసుకొని వివిధ క్రీడల్లో అత్యుత్తమమైన ప్రతిభా పాటవాలను ప్రదర్శించాలన్నారు. రాష్ట్ర జాతీయ క్రీడల్లో మంచి ప్రతిభ కనబరిచిన వారికి క్రీడల కోటాలో మంచి ఉద్యోగాలు పొందవచ్చు అన్నారు. అంతేగాక క్రీడాకారులు శారీరకంగా మానసికంగా దృఢంగా ఉంటారన్నారు. నిత్యం వ్యాయామం చెయ్యడం వల్ల, క్రీడలు ఆడటం వల్ల ఎంతో ఆరోగ్యంగా సైతం ఉంటారని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. జగదీశ్వరి వెంట అరకు నియోజకవర్గం టిడిపి ఇన్చార్జ్, విజయనగరం జోన్ ఆర్టీసీ చైర్మన్ శివేరి దున్నుదొర తదితరులు ఉన్నారు.

## అంతర్జాతీయ క్రీడలకు న్యాయ నిర్ణేతగా పాయసం



**అమలాపురంరూరల్, పెన్ పవర్, డిసెంబర్08:** ఒడిస్సా మాస్టర్స్ 2025 బ్యాడ్మింటన్ వరల్డ్ ఫెడరేషన్ టూర్ సూపర్ 100 అంతర్జాతీయ టోర్నమెంట్ కు కోనసీమ కు చెందిన పాయసంశ్రీనివాసరావు కు అవకాశం దక్కింది.. బాడ్మింటన్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా నుంచి నియామక ఉత్తర్వులు అందాయని తెలిపారు..

ఒడిస్సా మాస్టర్స్ 2025 బ్యాడ్మింటన్ వరల్డ్ ఫెడరేషన్ టూర్ సూపర్ 100 అంతర్జాతీయ బ్యాడ్మింటన్ టోర్నమెంట్ నిర్వహించడానికి బ్యాడ్మింటన్ వరల్డ్ ఫెడరేషన్ మరియు బ్యాడ్మింటన్ ఆసియా ఒడిస్సా బ్యాడ్మింటన్ అసోసియేషన్ కు అనుమతి ఇవ్వడం జరిగింది అని, ఈ టోర్నమెంటును ఒడిస్సా బ్యాట్మెంటన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరుగుతుంది అని , ఈ అంతర్జాతీయ టోర్నమెంట్ లో వివిధ దేశాలకు చెందిన క్రీడాకారులు పాల్గొంటారు అని తెలిపారు.

అమలాపురం కొంకాపల్లి చెందిన పాయసం శ్రీనివాసరావు బాడ్మింటన్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా గ్రేడ్ వన్ నేషనల్ అంపైర్ ఈయన నల్లచెరువు హైస్కూల్ పిడి గా విధులు నిర్వహిస్తున్నారు. ఎంతో ప్రతిష్టాత్మకమైన ఒడిస్సా మాస్టర్స్ 2025 బ్యాడ్మింటన్ వరల్డ్ ఫెడరేషన్ టూర్ సూపర్ 100 అంతర్జాతీయ టోర్నమెంట్ కు న్యాయనిర్ణేతగా బాడ్మింటన్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా నియమించిదని తెలిపారు.. పాయసం గతంలో పలు జాతీయ అంతర్జాతీయ టోర్నమెంట్ లకు న్యాయ నిర్నేతగా విధులు నిర్వహించారు..

ఒడిస్సా మాస్టర్స్ 2025 బ్యాడ్మింటన్ వరల్డ్ ఫెడరేషన్ టూర్ సూపర్ 100 టోర్నమెంట్ ఈనెల 9 వ తేదీ నుండి 14 తేదీ వరకు కటక్ లో జవహర్ లాల్ నెహ్రూ స్టేడియం లో జరుగునని తెలిపారు.

పాయసం శ్రీనివాసరావు ను అభినందించిన వారిలో ఆంధ్రప్రదేశ్ బాడ్మింటన్ అసోసియేషన్ సెక్రటరీ అంకమ్మ చౌదరి గారు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అసోసియేషన్ సెక్రటరీ బాలు గారు కె. ఎస్.బి. ఎ. అధ్యక్షులు మెట్ల రమణ బాబు గారు సీనియర్ వైస్ ప్రెసిడెంట్ అల్లాడ శరత్ గారు. బీవీసి విద్యా సంస్థల అధినేత శ్రీ బోనం కనకయ్య గారు రాష్ట్ర టిడిపి నాయకులు గంధం పల్లంరాజు గారు జనసేన నాయకులు మాజీ మున్సిపల్ చైర్మన్ యాళ్ళ సతీష్ గారు జనసేన నాయకులు కల్వకొలను తాతాజీ గారు నల్లచెరువు గ్రామ పెద్దలు మరియు నల్లచెరువు ప్రధానోపాధ్యాయినీ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు తదితరులు అభినందించారు.

## సమస్యల పరిష్కారానికి పుట్టిందే జనసేన -సువర్ణ రాజు

**గోపాలపురం, పెన్ పవర్, డిసెంబర్ 8.**
ప్రజా సమస్యల పరిష్కారానికి ఆవిర్భవించిన పార్టీయే జనసేన అని ఆ పార్టీ గోపాలపురం నియోజకవర్గ ఇన్చార్జ్ దొడ్డిగర్ల సువర్ణ రాజు అన్నారు. నల్లజర్ల మండలం చీపురు గూడెం గ్రామంలో ఒక క్రైస్తవ ప్రార్థన ఆలయం దగ్గర రహదారి మధ్యలో విద్యుత్ స్తంభం ఉంది. దానివల్ల రహదారిపై ప్రయాణం చేయడానికి ఇబ్బందులు ఎదురవుతున్నాయని స్థానికులు సమస్యను జనసేన నాయకుల దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన జనసేన నాయకులు ఇన్చార్జి సువర్ణరాజు తో కలిసి సంఘటన స్థలానికి వెళ్లి పరిశీలించారు. స్థానిక శాసనసభ్యులు మద్దిపార్టీ వెంకటరాజు తో సమస్యను చర్చించి విద్యుత్ అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. స్పందించిన విద్యుత్ అధికారులు రోడ్డు మధ్యలో ఉన్న విద్యుత్ స్తంభాన్ని తొలగించడంతో సమస్యకు పరిష్కారం లభించినట్లు అయింది. దీనితో పరిసర ప్రాంతాల ప్రజలు స్థానిక శాసనసభ్యులు, జనసేన నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. సందర్భంగా సువర్ణ రాజు మాట్లాడుతూ నియోజకవర్గ వ్యాప్తంగా ఎన్నో సమస్యలు తమ పార్టీ నాయకుల దృష్టికి వస్తున్నాయన్నారు. వాటిని స్థానిక శాసనసభ్యుల సహకారంతో అధికారులు దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తున్నామన్నారు. ప్రజలు తమ సమస్యల్ని నాయకుల దృష్టికి తీసుకొస్తే పరిష్కారం లభిస్తుందని సూచించారు. ఆయన వెంట జనసేన నాయకులు గుండా బత్తుల వరుణ్ కుమార్, జనసేన నల్లజర్ల మండల కార్యదర్శి కొత్తపల్లి హరిబాబు, టిడిపి నాయకులు సుబ్బారావు, కూటమి నాయకులు ఉన్నారు.

## జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమం

* ఎస్పీ అద్నాన్ నయీం అస్మి ఐపీఎస్ ఆదేశాలు : ప్రజా పిర్యాదులకు నిర్ణీత గడువులో శాశ్వత పరిష్కారం



**పెన్ పవర్ – భీమవరం ఎ నవంబర్ 08:**పశ్చిమ గోదావరి జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో సోమవారం (డిసెంబర్ 08) "ప్రజా సమస్యల పరిష్కార వేదిక – మీకోసం" కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ శ్రీ అద్నాన్ నయీం అస్మి, ఐపీఎస్ గారు నిర్వహించారు. ప్రజల నుండి నేరుగా వచ్చిన వివిధ ఫిర్యాదులను స్వయంగా ఎస్పీ స్వీకరించి, ప్రతి సమస్యను శ్రద్ధగా విని వెంటనే స్పందించారు. ప్రజా పిర్యాదుల పరిష్కారంలో ఎటువంటి నిర్లక్ష్యం ప్రదర్శించకుండా, నిర్ణీత గడువులోగా చట్ట పరిధిలో శాశ్వత పరిష్కారం చూపాలంటూ జిల్లా పోలీసు అధికారులకు ఆయన కఠిన ఆదేశాలు జారీ చేశారు. అర్జీదారుల సమస్యలపై పూర్తి స్థాయి విచారణ జరిపి, ఇలాంటి సమస్యలు తిరిగి పునరావృతం కాకుండా పూర్తిస్థాయిలో పరిష్కరించాల్సిన బాధ్యత పోలీసులదేనని ఎస్పీ స్పష్టం చేశారు.

ఈ సందర్భంగా కుటుంబ కలహాలు, సైబర్ మోసాలు, భర్త – అత్తారింటి వేధింపులు, భూ–ఆస్తి తగాదాలు, నకిలీ పత్రాలు, అధిక వడ్డీలు, ఆన్లైన్ మోసాలు, ప్రేమ పేరుతో మోసం తదితర విభిన్న సమస్యలపై మొత్తం 19 అర్జీలు ప్రజలు సమర్పించారు. ప్రతి ఫిర్యాదుపై సంబంధిత అధికారులను ఎస్పీ ఫోన్ ద్వారా సంప్రదించి, సమస్యలను చట్టరీతిలో విచారించి, నిర్ణీత సమయంలో పరిష్కారం చూపాలని ఆదేశించారు. ప్రజలు పోలీస్ శాఖను నమ్మదగిన భరోసాగా భావించేలా పనిచేయాలని ఆయన సూచించారు.

కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ (అడ్మిన్) శ్రీ వి. భీమారావు, జిల్లా స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ శ్రీ కె.వి.వి.ఎన్. సత్యనారాయణ, డీసీఆర్బీ ఇన్స్పెక్టర్ శ్రీ దేశంశెట్టి వెంకటేశ్వరరావు మరియు పలువురు అధికారులు పాల్గొన్నారు.

## చెరుకువాడ రంగనాథరాజుతో ముదునూరి మురళీకృష్ణం రాజు భేటి



**ప్రత్తిపాడు, పెన్ పవర్, డిసెంబర్ 08 :**ఆచంట మండలం తూర్పుపాలెంలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో ఆచంట నియోజకవర్గ ఇంచార్జ్ ఛ మాజీ మంత్రి చెరుకువాడ శ్రీ రంగనాథరాజుని నరసాపురం పార్లమెంటరీ పరిశీలకులు ముదునూరి మురళీకృష్ణం రాజు సోమవారం కలిశారు. రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న మెడికల్ ప్రైవేటీకరణ వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని ఆచంట నియోజకవర్గంలో నిర్వహించేందుకు విస్తృత వ్యూహరచనపై సమావేశం జరిగింది. ఈ నెల 10న సేకరించిన సంతకాల పత్రాలు జిల్లా వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయానికి పంపించేందుకు అవసరమైన ఏర్పాట్లను ఈ సందర్భంలో ఇద్దరూ సమీక్షించారు. గ్రామ స్థాయి కమిటీల నుంచి మండల నాయకత్వం వరకు ప్రతి కేడర్ చురుకుగా పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఆచంట నియోజకవర్గ కీలక నాయకులు, మండల బాధ్యులు హాజరై కార్యాచరణపై చర్చించారు. కోటి సంతకాల ప్రోగ్రాంను ప్రజా ఉద్యమంగా మార్చాలని నాయకులు సంకల్పం వ్యక్తం చేశారు.

## ఎమ్మెల్యే సత్యప్రభను కలిసిన కొత్త సూపరింటెండెంట్ సౌమ్య

* సౌమ్యను ఎమ్మెల్యేకు పరిచయం చేసిన టిడిపి నాయకుడు వెలుగుల నాని
* సిహెచ్‌సీ పనితీరుపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఎమ్మెల్యే సూచన



**ప్రత్తిపాడు, పెన్ పవర్, డిసెంబర్ 08 :**ప్రత్తిపాడు కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌కు తాజాగా నియమితులైన సూపరింటెండెంట్ సౌమ్యను టిడిపి నాయకుడు, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు వెలుగుల నాని ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభకు సోమవారం మర్యాదపూర్వకంగా పరిచయం చేశారు. ఈ సందర్భంగా వెలుగుల నాని ఆసుపత్రిలో కొనసాగుతున్న సేవలు, పరిష్కారం అవసరమైన అంశాలపై ఎమ్మెల్యేకు సంక్షిప్తంగా వివరించినట్లు తెలిసింది. ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ మాట్లాడుతూ "ప్రత్తిపాడులో వైద్య సేవలు మరింత మెరుగుపడేలా సూపరింటెండెంట్ ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి. రోగులకు సకాలంలో చికిత్స అందించడంలో ఎలాంటి లోపాలు తలెత్తకుండా పర్యవేక్షణ పెంచాలి. అవసరమైన వ్యవస్థలు, వనరులు వినియోగంలో పారదర్శకత పాటించి ఆసుపత్రిని ఆదర్శ కేంద్రంగా తీర్చిదిద్దాలి" అని సూచించారు. ఎమ్మెల్యే సూచనలు విన్న సౌమ్య, ఆసుపత్రి సేవల బలోపేతం కోసం కృషి చేస్తామని, రోగులకు మెరుగైన వైద్యాన్ని అందించడం ప్రధాన లక్ష్యంగా ముందుకు సాగుతామని హామీ ఇచ్చినట్లు సమాచారం.

## నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే సత్య ప్రభ రాజా మాస్టర్ ప్లాన్ రెడీ...!



* సిఎస్ఆర్ నిధులతో భారీ పనులకు శ్రీకారం చుట్టాలన్న ఎమ్మెల్యే
* గ్రామాలపై ఫుల్ ఫోకస్.. నూరు శాతం అభివృద్ధే లక్ష్యం...!

**ప్రత్తిపాడు, పెన్ పవర్, డిసెంబర్ 08 :**మండలంలోని పెదకంకర్లపూడిలోని టీడీపీ కార్యాలయంలో ఎమ్మెల్యే వరుపుల ప్రభ రాజా ఆధ్వర్యంలో నియోజకవర్గ విజనరీ యాక్షన్ ప్లాన్ కమిటీ అధికార బృందంతో సమీక్ష సమావేశం జరిగింది. నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి ఉపయుక్తమైన వివిధ ప్రణాళికలు, ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా ప్రజలు పంపిన ఫిర్యాదుల పరిష్కారం, గ్రామాల వారీగా అభివృద్ధి కార్యక్రమాల పురోగతిపై ఈ సమావేశంలో విస్తృతంగా చర్చించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రతి గ్రామాన్ని దత్తత పద్ధతిలో అభివృద్ధి చేసేందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని సూచించారు. గ్రామాల్లో మౌలిక వసతులు, రహదారులు, త్రాగునీటి సదుపాయాలు, స్మశానాల అభివృద్ధిని ప్రాధాన్యంగా తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. సిఎస్ఆర్ నిధులను సమర్థవంతంగా వినియోగించి ప్రజలకు ప్రత్యక్ష ప్రయోజనం చేకూరేలా ప్రాజెక్టులు రూపొందించాలని కోరారు. అలాగే వ్యవసా యాభివృద్ధి, నీటిపారుదల సమస్యలు, హౌసింగ్ కేటాయింపులు, ఇళ్ల స్థలాల పంపిణీ వంటి ప్రజా సమస్యలపై పూర్తి వివరాలతో నివేదికలు సిద్ధం చేయాలని సూచించారు. ప్రజలకు మరింత మెరుగైన పాలన అందించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ సమావేశంలో సి.వి.ఏ.పీ టీమ్ చైర్‌పర్సన్ ఎమ్మెల్యే సత్యప్రభ, కన్వీనర్ ఎంపీడీఓ, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# మండల ఎస్.టి.యు. కమిటి ఎన్నిక

**అంబాజీపేట, పెన్ పవర్, డిసెంబరు 08:**ఎస్. టి.యు. మండల కార్యవర్గ సమావేశం సోమవారం జరిగింది. ఈ సమావేశంలో కార్యవర్గ ఎన్నిక నిర్వహించారు. ఈ ఎన్నికలో మండల అధ్యక్షులు గా కుంపట్ల వెంకట సుబ్బారావు, ప్రధాన కార్యదర్శిగా ఎమ్.డి. షరీఫ్, ఆర్థిక కార్యదర్శి గా బల్ల శివలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన కార్యవర్గానికి ఎస్.టి.యు. రాష్ట్ర కన్వీనర్ బోనం గంగాధర్, బాలనాగు గుప్తా, బల్ల శ్రీనివాస్, మట్టా ధనలక్ష్మి తదితరులు అభినందనలు తెలిపారు.





## బాధితుల సమస్యలకు సత్వర న్యాయం అందించడమే లక్ష్యం



* జిల్లా ఎస్.పి రాహుల్ మీనా

**అమలాపురంరూరల్, పెన్ పవర్, డిసెంబర్ 08**: డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీజిల్లాప్రజల సమస్యలను పరిష్కరించే దిశగా, సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయం నందు "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్.పి రాహుల్ మీనా, జిల్లా అడిషనల్ ఎస్.పి ఏ.వి.ఆర్.పి.బి ప్రసాద్ తో కలిసి పాల్గొన్నారు.

జిల్లా నలుమూలల నుండి వచ్చిన బాధితులు తమ సమస్యలను ఎస్.పి దృష్టికితీసుకువచ్చారు. ఎస్.పి రాహుల్ మీనాప్రతిఅర్జీదారునితో ముఖాముఖిగా మాట్లాడి, వారి సమస్యలను సానుకూలంగా, క్షుణ్ణంగా అడిగి తెలుసుకున్నారు.

ఈ కార్యక్రమంలో 36 ఫిర్యాదులు వచ్చాయి.ప్రధానంగా భూ తగాదాలు, కుటుంబ కలహాలు, ఆస్తి వివాదాలు మరియు సివిల్ తగాదాలకు సంబంధించిన ఫిర్యాదులు ఎక్కువగా వచ్చాయి.

స్వీకరించిన ఫిర్యాదులను తక్షణమే సంబంధిత పోలీస్ స్టేషన్లకు సిఫార్సు చేశారు. బాధితుల ఫిర్యాదులపై వెంటనే స్పందించి, క్షేత్రస్థాయిలో నిష్పక్షపాతంగా విచారణ జరపాలని అధికారులను ఆదేశించారు. చట్టపరిధిలో బాధితులకు త్వరితగతిన న్యాయం జరిగేలా చూడాలని, పెండింగ్ లో ఉన్న అర్జీలను నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని సూచించారు. ప్రజలకు పోలీసు వ్యవస్థపై నమ్మకం కలిగించేలా, ప్రతి ఫిర్యాదును పారదర్శకంగా పరిష్కరిస్తామని ఎస్.పి గారు బాధితులకు భరోసా కల్పించారు.

ఈ కార్యక్రమంలో ఎస్.పి రాహుల్ మీనా , అడిషనల్ ఎస్.పి ఏ వి ఆర్ పి బి ప్రసాద్ తో పాటు పోలీస్ కార్యాలయ సిబ్బంది మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ఇక.. ప్రయాణం హాయిగా..



**ఏలూరు డిసెంబర్ 8 పెన్ పవర్ :** అభివృద్ధికి చిహ్నాలైన రోడ్లను వైకాపా ప్రభుత్వం ఐదేళ్ల పాలనలో పట్టించుకోలేదు. రోడ్ల నిర్వహణ లేక అధ్వానంగా మారిన రోడ్లపై ఏర్పడిన పెద్ద గుంతలతో కొందరు నిండు ప్రాణాలను కోల్పోయినా వాటిని పూర్చడం పై శ్రద్ధ చూపించలేదు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రోడ్ల అభివృద్ధిపై దృష్టి సాధించింది. పట్టణాలలో వాహనాల రద్దీతో పాటు, గ్రామీణ ప్రజలు ఎక్కువగా రాకపోకలు సాగించే దారుల్లో గుంతలన్నీ పూడ్చాలని సంకల్పించిందని ఏలూరు ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య (చంటి) అన్నారు. నియోజకవర్గం పరిధిలో అవసరమైన ప్రాంతాల్లో రహదారుల విస్తరణ పనులకు అత్యధిక ప్రాధాన్యత నిస్తున్నామని స్పష్టం చేశారు. నియోజకవర్గ పరిధిలో మరిన్ని రహదారుల నిర్మాణానికి దశలవారీగా చర్యలు చేపట్టనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఏలూరు నియోజకవర్గంలో రహదారుల అభివృద్ధి పనులను ఎమ్మెల్యే సోమవారం పర్యవేక్షించారు. నగరంలో నిత్యం రద్దీగా ఉండే స్థానిక తంగెళ్ళమూడి నుండి జంగారెడ్డిగూడెం వైపు వెళ్ళే రోడ్డుతో పాటూ, చింతలపూడి వైపు వెళ్ళే రోడ్డు విస్తరణా పనులు చివరిదశకు చేరుకున్నాయి. విస్తరణా పనులను పరిశీలించిన అనంతరం ఆయన వాహనాల రాకపోకలకు అంతరాయం కలగకుండా వాహనాలు పార్కింగ్ చేసేలా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బడేటి చంటి మాట్లాడుతూ తంగెళ్ళమూడి రోడ్డును నాలుగు లైన్ల రహదారిగా అభివృద్ధి చేస్తున్నామన్నారు. ఎన్‌క్యాప్ నిధులు కోటి 10లక్షల రూపాయలు, కార్పొరేషన్ జనరల్ ఫండ్స్ 24లక్షల రూపాయలు మొత్తం కలిసి కోటి 34లక్షల రూపాయలతో ఈ రోడ్డు విస్తరణ పనులు చేపట్టామన్నారు. ఎండ్ టూ ఎండ్ రోడ్డే లక్ష్యంగా అన్నిప్రాంతాల్లోనూ ఇదే విధానాన్ని అవలంభించనున్నామన్నారు. రోడ్ల నిర్మాణాలు పూర్తయితే వాహనదారులకు ట్రాఫిక్ కష్టాలు తీరనున్నాయని వెల్లడించారు. ముఖ్యంగా లారీలను రోడ్డు పక్కన నిలిపితే కఠిన చర్యలు తీసుకుంటామని, ఈ విషయంలో లారీ యజమానులు కూడా సహకరించాలని ఆయన సూచించారు. ఆయన వెంట ఈడా చైర్మన్ పెద్దిబోయిన శివప్రసాద్, ఏఎంసి చైర్మన్ మామిళ్ళపల్లి పార్థసారథి, కో ఆప్షన్ సభ్యులు ఎస్మెమ్మార్ పెదబాబు, చోడే వెంకటరత్నం కార్పొరేటర్లు, క్లస్టర్ ఇంచార్జ్ రెడ్డి నాగరాజు ,డివిజన్ ఇన్చార్జి తెలుగుదేశం పార్టీ నాయకులు అమరావతి అశోక్, మంచెం మైబాబు, తదితరులు ఉన్నారు.

## ఎరువుల కంపెనీ గొడౌన్లపై వ్యవసాయ శాఖ తనిఖీలు



**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, డిసెంబర్ 08:** తణుకు ఏడీఏ జి. నరేంద్ర ఆధ్వర్యంలో వ్యవసాయ శాఖ అధికారులు సోమవారం పట్టణం మరియు మండలంలోని కడియద్ద, పెదతాడేపల్లి గ్రామాల్లో ఉన్న ఎరువుల కంపెనీల గొడౌన్లను పరిశీలించారు.

ఈ సందర్భంగా పట్టణంలోని ఎరువుల స్టాక్ రిజిస్టర్, భౌతిక స్టాక్‌లను సవివరంగా తనిఖీ చేశారు. రబీ సీజన్ ప్రారంభమైన నేపథ్యంలో పెద్దతాడేపల్లి గ్రామంలోని ఏపీ మార్క్‌ఫెడ్ గోడౌన్ రికార్డులను కూడా పరిశీలించినట్లు మండల వ్యవసాయ అధికారి వి. నారాయణరావు తెలిపారు.

కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలను వేగంగా పరిష్కరించాలి

* అధికారులకు అదనపు కమిషనర్ కె.టి. సుధాకర్ ఆదేశాలు



**కాకినాడ, పెన్ పవర్,డిసెంబర్ 8:** పిజిఆర్ఎస్ కార్యక్రమంలో ప్రజలు సమర్పించిన అర్జీలను త్వరితగతిన పరిష్కరించేలా సంబంధిత విభాగాధికారులు చర్యలు తీసుకోవాలని నగర పాలక సంస్థ అదనపు కమిషనర్ కె.టి. సుధాకర్ ఆదేశించారు. ప్రతి సోమవారం జరుగుతున్న ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పిజిఆర్ఎస్) కార్యక్రమం ఈ సోమవారం కూడా నగర పాలక సంస్థ కార్యాలయంలో యథావిధిగా నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కమిషనర్ సుధాకర్ స్వయంగా ప్రజల నుండి అర్జీలు స్వీకరించి వారి సమస్యలు, ఇబ్బందులను తెలుసుకున్నారు. డ్రైనేజీ సమస్యలు, వీధిలైట్లు, అక్రమ నిర్మాణాల తొలగింపు తదితర అంశాలపై ప్రజలు తమ సమస్యలను వివరించారు. మొత్తం 11 అర్జీలు అందగా, వాటిని అత్యవసరంగాపరిష్కరించాల్సిందిగా సంబంధిత అధికారులకు ఆయన సూచించారు. అంతకుముందు జరిగిన "డయల్ యువర్ కమిషనర్" కార్యక్రమంలో ఇద్దరు పౌరులు ఫోన్ ద్వారా తమ సమస్యలను తెలియజేశారు. కార్యక్రమంలో ఎస్ఇ వెంకట్రావు, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ పృథ్వీచరణ్, ఎసిపి కృష్ణరావు, టిపిఆర్వో శైలజ, మేనేజర్ సీతారాం తదితర అధికారులు పాల్గొన్నారు.

## విభజన హామీల అమలు పై ప్రశ్నించని ప్రజాప్రతినిధులను సాగనంపాలి



* ఆంధ్రుల భవిష్యత్ ను దోచుకుంటున్న నేతలను సాగనంపాలి
* రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ వ్యవస్థాపక అధ్యక్షులు మేడా శ్రీనివాస్ పిలుపు

**రాజమహేంద్రవరం, పెన్ పవర్, డిసెంబర్ 8:** విభజన ఆంధ్రప్రదేశ్ హామీల అమలు పై రాష్ట్ర పార్లమెంట్ సభ్యులు , ఎమ్మెల్యేలు చట్ట సభల్లో ప్రశ్నించడం లేదని, ప్రజధనాన్ని జీతాలుగా తీసుకుంటూ చట్ట సభల్లో బాధ్యతలను విస్మరించి కాలక్షేపం చేస్తున్నారని రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ వ్యవస్థాపక అధ్యక్షులు మేడా శ్రీనివాస్ విమ ర్శించారు. సభకు ఆర్పిసి సీనియర్ సెక్యులర్ పెండ్యాల కామరాజు అధ్యక్షత వహించారు. రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ (అర్పిసి) ప్రధాన కార్యాలయంలో జరిగిన పార్టీ వారాంతపు సమావేశంలో అర్పిసి వ్యవస్థాపక అధ్యక్షులు మేడా శ్రీనివాస్ మాట్లాడుతూ, పార్లమెంట్ లో పోలవరం జాతీయ ప్రాజెక్ట్ , డివిజన్ తో కూడిన రైల్వే జోన్ , రామాయపట్నం మేజర్ పోర్ట్ , ప్రభుత్వ సంస్థగా కడప ఉక్కు ఫ్యాక్టరి , క్యేప్టివ్ మైన్స్ తో ప్రభుత్వ సంస్థగా విశాఖ ఉక్కు నిర్వహణ , విభజన అనంతరం 52శాతం నిష్పత్తి వాటా, కాకినాడ పెట్రో కెమికల్ కంపెక్స్ , విభజన హామీల కోసం గళమెత్తిన ఆంధ్రప్రదేశ్ ఎంపిలు ఒక్కరూ లేరని గుర్తుచేసారు. రాష్ట్ర ఎమ్మెల్యే లు సైతం ఎంపి లతో పోటి పడుతున్నారని ఎద్దేవా చేసారు. ఎంపిలు, ఎమ్మెల్యేల కన్నా సర్పంచ్ లు, కౌన్సిలర్స్ ప్రజలకు అందుబాటులో వుంటు భాద్యతలను సమర్ధవంతంగా నిర్వహిస్తున్నారన్నారు. ఎమ్మెల్యే ,ఎంపి ల్లో మార్పు రాకపోతే ప్రజా తిరుగుబాట్లు తప్పవని హెచ్చరించారు . ఆంధ్రుల మౌనం రాష్ట్ర సంపదను, భవిష్యత్ తరాలను ను దోచుకోవటానికి దోహదపడుతుందని వాపోయారు. ప్రస్తుత పాలక నేతలకు ఆంధ్రప్రదేశ్ మట్టి వాసన తెలవదని, రాజకీయాలను రాష్ట్రంలో శాసిస్తుంటారని ఎద్దేవా చేశారు. వీరి స్వార్థం కోసం ప్రాంతీయ విద్వేషాలను రెచ్చగొడుతూ సొంత ప్రయోజనాలు పొందుతున్నారని విమర్శించారు. ఇరు రాష్ట్రాల మధ్య విద్వే షాలను రెచ్చగొడుతూ వారి సొంత రాజకీయ ప్రయోజనాలను సాధించుకుంటున్నా రన్నారు. రాష్ట్రం ఎంపి లు, ఎమ్మెల్యే లు సొంత నియోజకవర్గాల అభివృద్ధికి పనిచేయడం లేదని విమర్శించారు. ప్రత్యామ్నాయ రాజకీయ మార్పుతో ఆంధ్రప్రదేశ్ లో సంపదను సృష్టిద్దామని, సామాన్యుల భూమి హక్కును సాధిద్దామని పిలుపునిచ్చారు. పూర్తి స్థాయి రాజకీయ మార్పు ఆంధ్రప్రదేశ్ లో మొదలవుతుందని , పాలనను మూలాల్లో నుండి సంస్కరించుకుంటామని , ఆంధ్రప్రదేశ్ లో గల 175 అసెంబ్లీ, 25 పార్లమెంట్ నియోజకవర్గాల్లోను జై ఆంధ్ర నినాదం స్వాతంత్ర్య పోరాటానికి నాందిగా వున్నాయని , 2029 నాటి చట్ట సభల్లో సమర్థులైన వారు ప్రాతినిత్యం వహించటం ఖాయమని , ప్రస్తుత ఆంధ్రప్రదేశ్ వ్యాపార రాజకీయ పార్టీలు కనుమరుగవ్వటం తప్పదని , ప్రత్యామ్నాయ రాజకీయ నిర్మాణ దిశగా ప్రజలతోను , యువత తోను సంప్రదింపులు విస్తృతంగా జరుగుతున్నా యని అర్పిసి అధ్యక్షులు మేడా శ్రీనివాస్ తెలిపారు. ఈ సమావేశంలో అర్పిసి సెక్యులర్స్ డి వి రమణమూర్తి, ఎమ్ డి హుస్సేన్, దుడ్డే సురేష్, బర్ల సతీష్ , దోషి నిషాంత్ , వాడపల్లి జ్యోతిష్ , గుడ్ల సాయి దుర్గాప్రసాద్ , దుడ్డే త్రినాద్ , బసా సోనియా , వల్లి శ్రీనివాసరావు, యర్రా బాల మురళి కృష్ణ , అల్లాడ రమేష్ , మాసా అప్పాయమ్మ , సుంకర వెంకట భాస్కర రంగారావు , కాకర ప్రసాద్ , కూరాకుల నాగమణి, కందివలస రమణ, , మేకల కిరణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ శాఖ హాస్టల్ సమస్యల పరిష్కరించండం లో ప్రభుత్వ వైఫల్యం



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, డిసెంబర్ 8**

సోషల్ వెల్ఫేర్ కాలేజీ బాయ్స్ హాస్టల్ నెంబర్ 1 లో పూర్తి స్థాయి లో మెనూ అమలు చేయాలని, పర్మినెంట్ వార్డెన్, పూర్తిస్థాయి సిబ్బంది నియమించాలని, మౌలిక వసతులు కల్పించాలని పీడీఎస్యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ కిరణ్ కుమార్ విజ్ఞప్తి చేశారు.

ఈ వసతి గృహం లో అనేక సమస్యలు తాండవిస్తున్నాయిని, పీడీఎస్యూ తూర్పు గోదావరి జిల్లా కార్యవర్గం పూర్తి స్థాయిలో సర్వే చేసి జిల్లా సంక్షేమ హాస్టల్ అధికారికి గజరూద్దీన్ కి జరిగిన పరిణామాలు తెలియచేసారన్నారు . ఇంచార్జులు నియామకం తొలగించి పూర్తి స్థాయిలో వార్డెన్ , కుక్, కమాటి, వాచ్ మెన్స్ , హెల్పర్స్ ని నియమించాలని కోరడం జరిగిందన్నారు. . ప్రవేట్ బిల్డింగ్ లో హాస్టల్ నిర్వహించడం వల్ల ప్రభుత్వ నిధులు దుర్వినియోగం అవుతున్నాయని, (1) హాస్టల్ లో 65 మంది స్టూడెంట్స్ ఉన్నారు నెం: 2 హాస్టల్ కెపాసిటీ 380 మంది ని రెండు హాస్టల్స్ కలిపి పెడితే మంచిదని అభిప్రాయపడ్డారు. నెం: 2 హాస్టల్ సమస్యలనుండి బయట పడాలంటే ఫుడ్ కోర్ట్ స్టార్టింగ్ లో ఒక పెద్ద గేట్ పెట్టాలి, సీసీ కెమెరాలు ఫుటేజ్ పెట్టాలని హై కోర్ట్ ఆదేశించిందన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చి 18 నెలలు గడుస్తున్నా విద్యార్థి సంఘాలు ఆధ్వర్యంలో విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ దృష్టికి హాస్టల్స్ లో మెస్ ,కాస్మొటిక్స్ పెంచాలని ,నూతన భవనాలు నిర్మాణం చెయ్యాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్రం లో మెనూ అమలు చేయడం లేదని , పూర్తి స్థాయిలో నిజనిర్ధారణ కమిటీలు వెయ్యాలని ఆయన డిమాండ్ చేయడం జరిగింది. లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమం ఉధృతం చేస్తామనడంతో పరిష్కరిస్తానని హామీ ఇచ్చారన్నారు. జిల్లా ప్రధాన కేంద్రం లో సమస్యలు వస్తున్న సాంఘిక సంక్షేమశాఖ మంత్రి బాల డోలా బలవీరంజనేయస్వామి , ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ కేఎస్ జవహర్ స్పందించకపోవడం సిగ్గు చేటన్నారు. ఎముకలు కొరికే చలిలో హాస్టల్స్ విద్యార్థులు ఉంటున్న వారికి స్వెటర్స్ , ట్రంక్ పెట్టిలు, కంచాలు , జమ్ముఖానాలు, ఇతర వస్తువులు సదుపాయం కల్పించలేని దుస్థితి ఏర్పడిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులు తమకు జరిగిన అన్యాయంపై అధికారులను కలిసిన , స్పందనలో ఫిర్యాదు చేసిన ఇప్పటివరకు సమస్యను పరిష్కరించకుండా నీరు గారిస్తున్నారని ఆరాపించారు స్థానిక ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ హాస్టల్ కి వచ్చారని, గతం లో అధికారం లోకి వచ్చిన వెంటనే ఫుడ్ కోర్ట్ తొలగిస్తా మన్నారని . కూటమి ప్రభుత్వనికి 18 నెలలు సరిపోలేదా అని ప్రశ్నించారు. హాస్టల్ లో నాణ్యమైన భోజనం పెట్టాలనీ అడుగుతుంటే విద్యార్థులను బెదిరించడం అప్రజాస్వామికమన్నారు. ప్రభుత్వమే 26 కెలరీల భోజనం విద్యార్థులకు అందించాలని మెనూ అమలు కాకుండా ఎలా సాధ్యం అవుతుందో కూటమి ప్రభుత్వం చెప్పాలన్నారు. పర్మినెంట్ వార్డెన్ , సిబ్బంది గేట్ వద్ద ప్రవేట్ సెక్యూరిటీ గార్డ్ ని , స్టూడెంట్స్ కి ఐడెంటిటీ కార్డ్స్ , సీసీ కెమెరా , ఫుడ్ కోర్ట్ ఎంట్రెన్స్ లో ఒక గేట్ పెట్టాలి . హాస్టల్స్ లో మౌలిక సదుపాయాలు కల్పించాలి. జరిగిన పరిణామాలు పునరావృతం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. పూర్తి స్థాయి లో నిజ నిర్ధారణ కమిటీ వేసి నివేదిక సమర్పించి చర్యలు తీసుకోవాలి. లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు

## ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మెగా మెడికల్ క్యాంప్



**వై రామవరం, పెన్ పవర్, డిసెంబర్ 8:** గిరిజన ప్రాంత ప్రజల కోసం ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు , ఎన్టీఆర్ ట్రస్ట్ మేనేజర్ శ్రీకాంత్ తెలిపారు.

సోమవారం నిర్వహించిన ఈ వైద్య శిబిరములో జిఎస్ఎల్ ఆసుపత్రి వైద్య సిబ్బంది రోగులను పరీక్షించడం జరిగిందని తెలిపారు. జనరల్ మరియు కంటి వైద్య శిబిరాలు నిర్వహించినట్టు తెలిపారు. సోమవారం నిర్వహించిన వైద్య శిబిరంలో 180 మంది రోగులను పరీక్షించి ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. మండల కేంద్రంలో ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మండలములో మెడికల్ క్యాంప్ నిర్వహించడం జరిగిన విషయమని కూటమి నాయకులు తెలిపారు. ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి కి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ నాయకుడు పి.కాంతారెడ్డి, సీనియర్ నాయకులు పి. వెంకటరమణారెడ్డి, శ్రీను, సాంబమూర్తి, కృష్ణారెడ్డి, బాబి పాల్గొన్నారు.

## పార్టీలకు అతీతంగా రూ 13 లక్షల సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ.



**తాడేపల్లిగూడెం,పెన్ పవర్, డిసెంబర్ 08.** కూటమి ప్రభుత్వం పార్టీలకు అతీతంగా పేద ప్రజల కు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అందిస్తున్న సీఎం సహాయనిధి సద్వినియోగం చేయాలన్న కృత నిశ్చయంతో శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్ పనిచేస్తున్నారని తాడేపల్లిగూడెం మండల జనసేన అధ్యక్షుడు అడపా ప్రసాద్ అన్నారు. తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాసులు ఆదేశాల మేరకు తాడేపల్లిగూడెం రూరల్ మండలం సీఎం సహాయనిది చెక్కులు అందజేసిన తాడేపల్లిగూడెం మండలం జనసేన అధ్యక్షుడు అడపా ప్రసాద్ చేతుల మీదుగా 8 మంది లబ్ధిదారులకు 13 లక్షల రూపాయలు చెక్కులని పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో అడపా ప్రసాద్ మాట్లాడుతూ ప్రజలకు వెన్నంటి నిలిచే నాయకుడిగా బొలిశెట్టి శ్రీనివాస్ పేద ప్రజల పాలిట అండగా నిలిచారని అన్నారు. జిల్లాలో ఎక్కడా లేని విధంగా సుమారు మూడు కోట్ల రూపాయలను సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా నియోజకవర్గంలో ప్రజలకు అందించాలని తెలిపారు.

## సేవా కార్యక్రమాలు చేయడం అభినందనీయం. ఎమ్మెల్యే బొలిశెట్టి.



**తాడేపల్లిగూడెం,పెన్ పవర్, డిసెంబర్ 08.** సమాజ సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని అలాంటి స్థానిక 34 35 వారికి తమ అండదండలు అందిస్తానని శాసనసభ్యులు, రాష్ట్ర ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. స్థానిక 34, 35 వార్డు లకు చెందిన జనసైనికులు అంగిన

హరి కృష్ణ రూపొందించిన అభివృద్ధి క్యాలెండర్ను సోమవారం ఎమ్మెల్యే శ్రీనివాస్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వార్డులో బడి పిల్లల కోసం,వివిధ అభివృద్ధి కార్యక్రమాల కోసం సేవలు అందించిన హరికృష్ణ తదితరులు అభినందనీయులని అన్నారు. గత 18 నెలలుగా బొలిశెట్టి శ్రీనివాస్ చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ఈ క్యాలెండర్లో పొందుపరిచారు. ఈ కార్యక్రమంలో దినేష్ యాదవ్, పాలూరి వెంకటేశ్వరరావు, వీర మహిళలు జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## గూడెం పీజీఆర్ఎస్ కు 7 అర్జీలు



**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, డిసెంబర్ 08:** తాడేపల్లిగూడెం మున్సిపల్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక ( పి జి ఆర్ ఎస్ ) కార్యక్రమంలో మొత్తం ఏడు అర్జీలు స్వీకరించినట్లు మున్సిపల్ కమిషనర్ ఎం.ఏ. సుబాబు తెలిపారు. ఇందులో టౌన్ ప్లానింగ్ విభాగానికి మూడు, ఇంజినీరింగ్ శాఖకు మూడు, ఎస్టాబ్లిష్మెంట్ శాఖకు ఒక అర్జీ చేరినట్లు ఆయన పేర్కొన్నారు.

ప్రతి సోమవారం జరిగే ప్రజా సమస్యల వేదికను పట్టణ ప్రజలు సమర్థవంతంగా వినియోగించుకోవాలనే అభ్యర్థిస్తూ, తమ ఫిర్యాదులను పురమిత్ర యాప్ ద్వారా కూడా ఆన్లైన్‌గా పంపేందుకు సదుపాయం ఉందని కమిషనర్ సుబాబు తెలిపారు.

15వ వార్డ్ సావిత్రిపేటలో డ్రైనేజీ పై అక్రమాల వల్ల పారిశుద్ధ్య పరిస్థితులు దయనీయంగా మారాయని, ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని బీజేపీ నరసాపురం పార్లమెంట్ ఇంఛార్జ్ నరిసే సోమేశ్వరరావు ఈ సందర్భంగా కమిషనర్‌కు అర్జీ అందజేశారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఇంజనీర్ వై. వెంకటరమణ, మేనేజర్ రవి సుధాకర్, టౌన్ ప్లానింగ్ అధికారి, మెడికల్ అధికారి ఎన్. రాజు, మెప్మా, ఐసిడీఎస్ విభాగం, సానిటరీ అధికారులు పాల్గొన్నారు.

## వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో కార్డన్ అండ్ సెర్చ్

* ఈ సెర్చ్ లో 11 నెంబర్ లేని, రికార్డు లేని ద్విచక్ర వాహనాలు స్వాధీనం



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, డిసెంబర్ 8**
తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ డి. నరసింహ కిషోర్ ఆదేశాల మేరకు జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణ, అసాంఘిక శక్తుల కార్యకలాపాలను అణిచివేసేందుకుగాను సోమవారం తెల్లవారుజామున జిల్లాలోని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో పోలిసు సిబ్బంది, స్పెషల్ పార్టీ సిబ్బంది సంయుక్తంగా విస్తృతంగా కార్డన్ అండ్ సెర్చ్ అపరేషన్ నిర్వహించారు . ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, జిల్లాలో సమస్యాత్మక ప్రాంతాలలో ప్రతిరోజు ఈ కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించాలని జిల్లా పోలీసు అధికారులను ఆదేశించారు. జిల్లాలోని అసాంఘిక కార్యకలాపాలు జరుగుతాయని గుర్తించబడిన పరిసర ప్రాంతాలలో అణువణువు, క్షుణ్ణంగా సోదాలు నిర్వహించామన్నారు. అనుమానం ఉన్న వ్యక్తులపై ఆరా తీయడం జరిగిందన్నారు. శాంతిభద్రతలకు భంగం కలిగించే అసాంఘిక శక్తులను ఉపేక్షించబమని అటువంటి వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించినారు.

## లక్ష్యం 52 లక్షలు చేప పిల్లలు
## నదిలో వదిలింది కేవలం 28 వేలు మాత్రమే

* ఇదేంటని అడిగిన మత్స్యకారులపై అధికారులు బెదిరింపులు
* ప్రజా ప్రతినిధులు, అధికారుల సమక్షంలోనే మత్స్యశాఖ అధికారులు కుంభకోణం
* కుంభకోణం పై జిల్లా కలెక్టర్ కు, శాఖ కమిషనర్ కు ధవలేశ్వరం మత్స్యకారులు ఫిర్యాదు



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, డిసెంబర్ 8**
ప్రతి సంవత్సరం గోదావరి నదిలో చేపల వేట నిషేధం కాలంలో జిల్లా మత్స్య శాఖ అధికారులు చేప పిల్లలను( సీడ్) ను
వదిలిన వ్యవహారంలో జిల్లా మత్స్య శాఖ అధికారుల కుంభకోణం ఆలస్యంగా బయటపడింది. గోదావరి నదిలో చేపల వేట జీవనాధారంగా సుమారు 600 కుటుంబాలు జీవిస్తున్నాయి. ఈ మేరకు ధవలేశ్వరం ఫిషర్మెన్ కోపరేటివ్ సొసైటీ మత్స్యకారులు
గత వారం రోజులుగా ఆందోళన బాట పట్టారు. సోమవారం మత్స్యకార సొసైటీ జిల్లా అధ్యక్షుడు కె.ఇమాన్యుల్ మీడియా సమావేశం లో మాట్లాడుతూ, ప్రపంచ మత్స్యకార దినోత్సవ సందర్భంగా గత నెల 26వ తేదీన గోదావరి నదిలో ధవలేశ్వరం బ్యారేజీ వద్ద జిల్లా మత్స్యశాఖ అధికారులు లక్ష్యం మేరకు 52 లక్షల చేప పిల్లల (సీడు)ను గోదావరి నదిలో వదలాల్సి ఉందన్నారు. అయితే ప్రజా ప్రతినిధులు, అధికారుల సమక్షంలో నామమాత్రంగా కేవలం 28 వేల నుండి 30 వేలు మాత్రమే
నదిలో వదిలారని ఆయన తెలిపారు. ఈ మేరకు జిల్లా మత్స్యశాఖ అధికారులు సుమారు రూ. 30 లక్షల వరకు ఆర్థిక అవకతవకలకు పాల్పడ్డారని, పైగా తమ సంతకాలను ఫోర్జరీ చేసి శాఖ ఉన్నతాధికారులకు పైలు పంపించారని ఆయన ఆరోపించారు. ఇదేంటని అడిగిన మత్స్య కారులైన తమపై శాఖ అధికారులు, ముఖ్యంగా ఎఫ్ డి ఓ గణేష్ బెదిరింపులకు దాడులకు దిగుతున్నారని వాపోయారు. చేప పిల్లల కుంభకోణం పైన, అధికారుల దౌర్జన్యం పై జిల్లా కలెక్టరేట్లో పిజిఆర్ఎస్ లోను, రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరికి, రాష్ట్ర మత్స్య శాఖ కమిషనర్ కు ఫిర్యాదు చేశామని ప్రభుత్వ ఉన్నత అధికారులు విచారణ జరిపి బాధ్యులపై శాఖాపరమైన, చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. చేప పిల్లల సీడును కడియం మత్స్య శాఖ నర్సరీ నుంచి తీసుకువచ్చుని ఆ కేంద్రం దాదాపు శిథిలావస్థకు వచ్చిందని, ఆ కేంద్రానికి 52 లక్షల సీడ్ ను ఉత్పత్తి సామర్థ్యం లేదన్నారు.
ఈ సమావేశంలో సభ్యులు మెరుగు సత్తిబాబు మెరుగు సత్తిబాబు, సికోటి కామేశ్వరరావు , కే. హరిప్రసాద్, బొడ్డు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## అసంచార వ్యాధుల నివారణకు ఆరోగ్యకర జీవనశైలి అత్యవసరం: డా. అడ్డాల సత్యనారాయణ



**కాకినాడ, పెన్ పవర్,డిసెంబర్ 8:**అసంచార వ్యాధులు ఒకరి నుండి మరొకరికి వ్యాపించనివైనా,అవి జీవనశైలి,పర్యావరణం,జన్యువుల ప్రభావంతో ఏర్పడతాయని శ్రీ సత్య దంత వైద్యశాల అధినేత డా. అడ్డాల సత్యనారాయణ తెలిపారు. రమణయ్యపేటలో అడబాల ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహనా కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.గుండె జబ్బులు, కేన్సర్,మధుమేహం,అధిక రక్తపోటు,దీర్ఘకాలిక ఊపిరితిత్తుల వ్యాధులు ప్రపంచవ్యాప్తంగా ప్రధాన అసంచార వ్యాధులని, వీటిని 'నిశ్శబ్ద మహమ్మారి'గా పిలుస్తారని తెలిపారు. ఉప్పు, చక్కెర, కొవ్వులు అధికంగా తీసుకోవడం, శారీరక శ్రమ లేకపోవడం,ధూమపానం, మద్యపానం ఇవన్నీ ప్రధాన కారణాలని అన్నారు.ఆరోగ్య కరమైన ఆహారం, నిత్య వ్యాయామం,చెడు అలవాట్లకు దూరంగా ఉండటం ద్వారా ఈ వ్యాధులను నివారించవచ్చని సూచించారు.కార్యక్రమంలో అడబాల రత్న ప్రసాద్, నిమ్మకాయల వెంకటేశ్వరరావు, రాజా మరియు మహిళలు పాల్గొన్నారు.

# వాడపల్లి వెంకన్న దర్శనానికి భక్తుల వెల్లువ



**నిత్యాన్నప్రసాదానికి భక్తుల విరాళం**

**ఆత్రేయపురం పెన్ పవర్ డిసెంబర్ 8:** ఏడు వారాల వెంకన్న దర్శనాలు కొనసాగుతున్న వేళ, తెలుగు రాష్ట్రాల నానా ప్రాంతాల నుంచి భక్తులు భారీగా తరలివస్తున్నారు. సోమవారం ఆలయానికి విచ్చేసిన వేలాది మంది భక్తులు స్వామివారి నిలువెత్తు దర్శనం చేసుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.
ఆలయ వసంత మండపంలో స్వామివారి అష్టోత్ర పూజ, నిత్య కళ్యాణోత్సవాలు భక్తిశ్రద్ధల నడుమ నిర్వహించారు. స్వామి దర్శనం అనంతరం భక్తులు ఆలయ సన్నిధిలో ప్రతిరోజూ నిర్వహించే నిత్య అన్నప్రసాదంలో పాల్గొన్నారు.నిత్య అన్నప్రసాద సేవ కోసం ఆచంట మండలం కరుగోరుమిల్లికి చెందిన కంఠంశెట్టి సత్యకృష్ణ%-%జోషిత నాగ వెంకట్ కుటుంబ సభ్యులు రూ.30,116 విరాళంగా అందించారు. విరాళం అందించిన భక్తులకు ఆలయ అర్చకులు వేదమంత్రోచ్చారణల మధ్య ఆశీర్వదించగా, ఆలయ అధికారి శ్రీనివాస్ స్వామివారి చిత్రపటాన్ని బహూకరించారు.

## నిరుపేదలకు ఆదరణగా సీఎం సహాయనిధి



**17 మందికి రూ.15.97 లక్షల చెక్కులు పంపిణీ చేసిన మంత్రి సుభాష్**

**రామచంద్రపురం, పెన్ పవర్, డిసెంబర్ 8:**
వైద్య చికిత్స కోసం ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి గొప్ప భరోసాగా నిలుస్తోందని రాష్ట్ర కార్మికశాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు.రామచంద్రపురం నియోజకవర్గం పరిధిలో మంజూరైన మొత్తం రూ.15,97,244 విలువైన చెక్కులను 17 మంది లబ్ధిదారులకు సోమవారం తన క్యాంపు కార్యాలయంలో మంత్రి అందజేశారు.పేదలకు, మధ్యతరగతి కుటుంబాలకు భారమైన వైద్యఖర్చుల సమయంలో మానవతా దృక్పథంతో సీఎం నారా చంద్రబాబు నాయుడు ఆదుకుంటున్నారని మంత్రి పేర్కొన్నారు. ఎన్టీఆర్ వైద్యసేవలో లేని అనేక చికిత్సలకు భారీ ఖర్చులు అవుతుండగా, సీఎంఆర్ఎఫ్ పథకం వారికి వెలుగునిస్తున్నదన్నారు. నియోజకవర్గంలో ఇప్పటికే కోట్లాదిరూపాయలు సీఎం సహాయనిధి ద్వారా మంజూరు చేసి లబ్ధిదారులకు చేరవేస్తున్నట్లు చెప్పారు.కార్యక్రమంలో జనసేన ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్, పరిశీలకులు కావినాడ రామారావు, టిడిపి మండల అధ్యక్షులు కొత్తపల్లి శ్రీనుబాబు, మేడిశెట్టి రవికుమార్, చవ్వాకుల నారాయణమూర్తి, గరికపాటి సూర్యనారాయణ, స్వచ్ఛ ఆంధ్ర డైరెక్టర్ సలాది రమేష్, మాజీ కౌన్సిలర్ దంగేటి గౌరీశంకర్, వనుం వీరబ్రహ్మం,టేకుమూడి సత్యనారాయణ, గండి గోవిందు,చంద్ర శేఖర్, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## క్రీడల ప్రోత్సాహానికి మంత్రి సుభాష్ ముందంజ

**విద్యార్థులకు రూ.66 వేల క్రీడా పరికరాల పంపిణీ**

**రామచంద్రపురం, పెన్ పవర్,డిసెంబర్ 8:**
క్రీడలు విద్యార్థులకు శారీరక దారుఢ్యాన్ని అందించడమే కాకుండా, ఉజ్వల భవిష్యత్తుకు దారితీస్తాయని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. రామచంద్రపురంలోని కృత్తివెంటి పేర్రాజు పంతులు ఉన్నత పాఠశాల, ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాలలకు రూ.66 వేల విలువైన క్రీడా పరికరాలను మంత్రి సుభాష్ సోమవారం విద్యార్థులకు అందజేశారు.కాకినాడ రోటరీ క్లబ్ చైర్మన్ తడాల వీరవెంకట సత్యనారాయణ (బుజ్జి), మహేష్ బాబు ఫౌండేషన్ సహకారంతో సమకూరిన ఈ పరికరాలను విద్యార్థులకు అందజేసిన సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో పాల్గొనడం వల్ల ఒత్తిడి తగ్గి మానసిక సంతోషం కలుగుతుందన్నారు. కూటమి ప్రభుత్వం విద్య, క్రీడలకు సమాన ప్రాధాన్యం ఇస్తూ యువత అభివృద్ధి దిశగా కృషి చేస్తోందని చెప్పారు.ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ బుజ్జి, ఎంఈఓ వీర్రెడ్డి, సభ్యులు బ్లూ స్టార్ రాజా, ముమ్మిడి సత్యనారాయణ, అంకూరి సురానా, డాక్టర్ రేణుక,



ఉడుముడి సర్పంచ్ కోటిపల్లి సుబ్బారావు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ నారపురెడ్డి బలరాం, శివాలయం టెంపుల్ చైర్మన్ గణేష్ శర్మ, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ దంగేటి గౌరీ శంకర్, టేకుమూడి సత్యనారాయణ, అన్నయ్యపేట టిడిపి అధ్యక్షుడు మంగా కోటేశ్వరరావు, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## భారీ అన్నసమారాధన కార్యక్రమం.



**కె గంగవరం పెన్ పవర్ డిసెంబర్ 8:**:మండల కేంద్రమైన కె గంగవరం గ్రామంలో బస్ స్టాండు సెంటర్ లో శ్రీ అభయ ఆంజనేయ స్వామి వారి 64వ హనుమద్వ్రత జయంతి మహోత్సవాలు ఆదివారంతో ముగిశాయి కావున ఈ సందర్భంగా సోమవారం ఆలయ కమిటీ సభ్యులు భారీ అన్నసమారాధన కార్యక్రమం ఏర్పాటు చేసి అన్నప్రసాదం పంపిణీ చేశారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి అన్న ప్రసాదాన్ని స్వీకరించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు జనసేన యూత్ పాల్గొన్నారు.

## అసమర్థ పౌర విమానాయన మంత్రి నిర్వాకం వల్లనే ఇండిగో ఇబ్బందులు

**మీడియా సమావేశం లో జాతీయ అధికార ప్రతినిధి మాజీ ఎంపీ మార్గాని భరత్ విమర్శ**

**రాజమహేంద్రవరం, పెన్ పవర్, డిసెంబర్ 8:** స్థానిక పార్టీ కార్యాలయం లో మీడియా సమావేశం లో వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధికార ప్రతినిధి, మాజీ ఎంపీ మార్గాని భరత్ మాట్లాడుతూ, దేశం లో గత కొన్ని రోజులుగా జరుగుతున్న ఇండిగో విమానయాన సంస్థగత సమస్యల వలన వేల మంది ప్రయాణికుల ఇబ్బందులు పడుతున్నారని యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధికార ప్రతినిధి, మాజీ ఎంపీ మార్గాని భరత్ విమర్శించారు.స్థానిక పార్టీ కార్యాలయం లో మీడియా సమావేశం లో వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధికార ప్రతినిధి, మాజీ ఎంపీ మార్గాని భరత్ మాట్లాడుతూ, విమానయాన శాఖలో పిరియాడికల్ సమీక్ష లో మంత్రి నిర్లక్ష్యం చేయడం వల్లనే ఇబ్బంది ఏర్పడిందని ఆయన ధ్వజమెత్తారు. మానసిక ప్రశాంతత దెబ్బతీసే విధంగా పైలెట్ల పై పనిగంటలకు పెంచడం వల్ల జరగరాని ప్రమాదాలు జరుగుతాయని అప్పుడు ఎవరు బాధ్యత వహిస్తారని ఆయన ప్రశ్నించారు.
విమానయాన శాఖా మంత్రి తెలుగు వ్యక్తి రామ్మోహన్ నాయుడు అసలు ప్రపంచంలో తెలుగు జాతి పరువు తీశారని విమర్శించారు. విమానయాన శాఖకు సమస్యలు, సిబ్బంది కొరత, పైలెట్ ల కొరత, సమస్యలు ఉంటే వాటిని పరిష్కరించే దిశగా మంత్రి చర్యలు తీసుకోవడం లేదని విమర్శించారు. రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఈ సమస్య ను పర్యవేక్షిస్తున్నారని చెప్పడం అసలు నారా లోకేష్ కేంద్ర విమానా శాఖకు సంబంధం ఏమిటని ఎద్దేవా చేశారు. స్థానిక ప్రభుత్వాసుపత్రిని అభివృద్ధి చేస్తున్నామని, డాక్టర్లు, సిబ్బందిలో జవాబుదారితనం పెంచుతున్నామని గొప్పలు చెప్తున్న ఈవీఎం ఎమ్మెల్యే ఆస్పత్రిలో మరణలు జరుగుతుంటే ఏం చేస్తున్నారని విమర్శించారు. ఇటీవల ఆస్పత్రిలో ఒక బాలింత తగిన వైద్య సదుపాయం అందక చనిపోవడం, ఒక రోజు పాపకి తల్లి లేకుండా చేసిన వైద్యుల నిర్వాకం పై ప్రజా ప్రతినిధి ,డాక్టర్లు ఏం సమాధానం చెబుతారని అన్నారు. రాష్ట్రంలో వైద్య ప్రమాణాలు లేక ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రజలు ప్రాణాలతో చెలగటం ఆడుతున్న సిబ్బంది పై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. ఇదంతా జరుగుతుంటే చోద్యం చూస్తుందని, పైగా ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేయడం కోసం ప్రయత్నాలకి నిరసనగా పార్టీ రచ్చబండ నిర్వహిస్తూ కోటి సంతకాలు సేకరణకు సిద్ధం చేసామన్నారు. ప్రజలను వారి బాగోగులను పట్టించుకోవాలని వారి ఆరోగ్యం మీద శ్రద్ధ వహించాలన్నారు.




## కోటిపల్లి రేవు బాట శంకుస్థాపన.



**కె గంగవరం పెన్ పవర్ డిసెంబర్8:**అంబేద్కర్ కోనసీమ జిల్లా కె గంగవరం మండలం కోటిపల్లి-ముక్తేశ్వరం రేవు బాట నిర్మాణానికి సోమవారం ఉదయం శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించబడింది.రేవు కాంట్రాక్టర్ పప్పుల సాయిబాబు మరియు టీడీపీ సీనియర్ నాయకులు పప్పుల మసేను వెంకన్న (రేవు శ్రీను) చేతుల మీదుగా శంకుస్థాపన జరిగింది.గత నాలుగు నెలలుగా రేవు పంటు సేవలు నిలిపివేయబడిన కారణంగా కోనసీమ ప్రజలకు తీవ్ర ఇబ్బందులు తలెత్తిన విషయం తెలిసిందే ప్రయాణికులు సుమారు 50 కిలోమీటర్ల మేర అదనంగా ప్రయాణించవలసి రావడంతో,ముఖ్యంగా కార్తీకమాసంలో భక్తులు తీవ్ర అసౌకర్యాలను ఎదుర్కొన్నారు.రాబోయే 10 రోజుల్లో రేవు మార్గం పూర్తిగా సిద్ధమవుతుందనే ఆశాభావం స్థానికుల్లో నెలకొంది.ఈ కార్యక్రమంలో కోటిపల్లి సర్పంచ్ పేమ్మాడి బేబీ సత్తిబాబు, పంచాయితీ సభ్యుడు పేమ్మాడి సింహాద్రి,మానే గంగాధర్ ఇతర గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## మాదిగల ఆత్మీయ కలయిక విజయవంతం చేయండి

**ఎమ్మెల్సీ ఇజ్రాయిల్ పిలుపు**



**అల్లవరం,పెన్ పవర్,డిసెంబర్08:**డిసెంబర్ 11వ తేది అమలాపురం కొంకాపల్లి సత్తెమ్మ తల్లి ఆలయ ప్రాంగణంలో జరగబోవు "మాదిగల ఆత్మీయ కలయిక" కార్యక్రమం విజయవంతం చేయుట కొరకు అమలాపురం పట్టణంలోని మీడియా సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ శాసన మండలి సభ్యులు బొమ్మి ఇజ్రాయిల్ మాట్లాడుతూ మాదిగ సోదరులు సోదరీమణులు అక్క చెల్లెలు ఆడపడుచులు అందరూ డిసెంబర్ 11వ తేదీ ఉదయం 10 గంటలకు అమలాపురం కొంకాపల్లి శ్రీ సత్తెమ్మ తల్లి ఆలయ ప్రాంగణంలో నిర్వహించే "మాదిగల ఆత్మీయ కలయిక"కు పార్టీలకు అతీతంగా, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాల నుండి మాదిగ సోదరులు భారీ ఎత్తున తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేసి మాదిగల ఐక్యతకు నిరూపించుకొని తద్వారా రాజకీయంగా,సామాజికంగా ఎదుగుదలకు అందరూ కృషి చేయాలని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యార్లగడ్డ రవీందర్, మడికి శ్రీరాములు, బడుగు శ్రీను, పలివెల మోహన్ రావు, పలివెల నాగేంద్రప్రసాద్, ఆకుమర్తి దుర్గారావు, ఆనంద్ శేఖర్, మల్లవరపు శ్రీను, ఉందుర్తి ప్రసాద్, ఆకుమర్తి సత్యనారాయణ, రాయి ధనరాజు, ఉంద్రాజవరపు చిన్న,ఎమ్మార్పీఎస్ ఇంచార్జ్ దంసూరి,%శ్రీ%ఎంఆర్పిఎస్ ప్రెసిడెంట్ సవరపు భైరవమూర్తి, ఎంఎస్పి డిస్టిక్ రిప్రజెంటేటివ్ ఎన్. సత్యనారాయణ,ఎం పి ఎస్ డిస్ట్రిక్ట్ రిప్రజెంటేటివ్ ఆకుమర్తి మోహన్, మంద రామకృష్ణ,ఉండవల్లి ఎలియా, గంపల ప్రసాద్, చుట్టుగుల్ల కిషోర్, పెదపూడి శ్రీను, నేదునూరి నేతనీల్, ముసూడి నరసింహమూర్తి, సిహెచ్ రాధాకృష్ణ, ముసూడి బాలాజీ, ప్రేమ్ కుమార్, ఎల్ ప్రసాద్,సిహెచ్ సురేష్, కె రాఘవులు, కె నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా వినతులపై దృష్టి సారించండి

**కమిషనర్ రాహుల్ మీనా**

**రాజమహేంద్రవరం పెన్ పవర్, డిసెంబర్ 8**
సమస్యల పరిష్కారం కోరుతూ ప్రజలు ఇచ్చే వినతులపై సంబంధిత అధికారులు దృష్టి సారించాలని కమిషనర్ రాహుల్ మీనా సూచించారు. నగరపాలక సంస్థ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదికను సోమవారం నిర్వహించగా.. మొత్తం 23 అర్జీలు వచ్చాయి. వీటిలో ఇంజనీరింగ్ కి సంబంధించి 7, రెవెన్యూకి సంబంధించి 2, టౌన్ ప్లానింగ్ కి సంబంధించి 5, పబ్లిక్ హెల్త్ కి సంబంధించి 4, మెప్మాకు సంబంధించి 3, వార్డు సచివాలయాలకు సంబంధించి ఒకటి, పంచాయతీ రాజ్ శాఖకు సంబంధించి ఒకటి ఉన్నాయి. ఈ సందర్భంగా అర్జీదారులతో నేరుగా మాట్లాడి కమిషనర్ వారి గోడును ఆలకించారు. ఎక్కువ అర్జీలు నమోదవుతున్న శాఖల అధికారులతో సమీక్షించి పలు సూచనలు చేశారు. అనంతరం కమిషనర్ మాట్లాడుతూ.. పీజీఆర్ఎస్ కు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యమిస్తుందన్నారు. కనుక ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అందిన అర్జీలకు వేగవంతంగా పరిష్కారం చూపాలని అధికారులకు సూచించారు. అర్జీల పరిష్కార దిశగా తీసుకుంటున్న చర్యలను నిరంతరం ఆన్లైన్ లో అప్లోడ్ చేయాలన్నారు. సమస్యల పరిష్కారానికి క్షేత్రస్థాయి పరిశీలన తప్పనిసరి అని.. ఎట్టి పరిస్థితుల్లో అర్జీలు మాత్రం పునరావృతం కాకూడదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సేవల పట్ల ప్రజల అభిప్రాయం మెరుగ్గా ఉండేలా పని చేయాలని ఈ సందర్భంగా అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో




అదనపు కమిషనర్ పి.వి.రామలింగేశ్వర్, డిప్యూటీ కమిషనర్ ఎస్.వెంకట రమణ, ఎంహెచ్ఓ వినూత్న, ఎస్ఈ(ఇంఛార్జి) రీటా, డిప్యూటీ సిటీ ప్లానర్ నాయుడు, మేనేజర్ ఎండి అబ్దుల్ మలిక్, రెవిన్యూ అధికారి సీహెచ్ శ్రీనివాసరావు, అన్ని విభాగాల అధికారులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలపై తక్షణమే స్పందించండి- తూ.గో. ఎస్పీ



**రాజమహేంద్రవరం పెన్ పవర్, డిసెంబర్ 8**
తూర్పుగోదావరి జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన పీజీర్స్ కు 32 అర్జీలు వచ్చాయి. జిల్లా ఎస్పీ డి.నరసింహ కిశోర్ బాధితుల నుంచి స్వయంగా వినతులను స్వీకరించి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం సంబంధిత పోలీసు అధికారులతో ఫోన్లో మాట్లాడి.. బాధితుల ఫిర్యాదులను చట్టపరిధిలో విచారించి, సత్వరమే న్యాయం చేయాలని ఆదేశించారు. పీజీర్స్ అర్జీల పరిష్కారంలో జాప్యం వహించరాదని ఆయన స్పష్టం చేశారు

## కోరుకొండ ఎస్ఐ గా ఎస్. శ్రీనివాస్ బాధ్యతలు స్వీకరణ..



**కోరుకొండ, పెన్ పవర్,డిసెంబర్ 8:** కోరుకొండ సబ్ ఇన్స్పెక్టర్ గా ఎస్. శ్రీనివాస్ బాధ్యతలు చేపట్టారు.సోమవారం ఉదయం ఆయన పెద్దాపురం నుండి కోరుకొండ బదిలీపై వచ్చారు. ఇక్కడ పనిచేసిన కె వి నాగార్జున బదిలీపై వెళ్లారు. ఈ సందర్భంగా ఎస్ఐ శ్రీనివాస్ మాట్లాడుతూ మండలంలో ఎక్కడైనా అసాంఘిక కార్యక్రమాలు, పేకాట, కోడిపందాలు చేపడితే కఠిన చర్యలు తప్పవని ఆయన అన్నారు.

## బి సి వై పార్టీ మహా సదస్సు జయప్రదం చేయండి: ప్రతిపాడు ఇంచార్జ్ గొంప శివకుమార్ యాదవ్.



**ఏలేశ్వరం, పెన్ పవర్, డిసెంబర్ 8:** బి సి వై పార్టీ మహాసదస్సును జయప్రదం చేయాలని బీసీవై పార్టీ ప్రత్తిపాడు ఇంచార్జ్ గొంప శివకుమార్ యాదవ్ పిలుపునిచ్చారు.బీ సి వై పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు రామచంద్ర యాదవ్ ఆధ్వర్యంలో విజయవాడలో డిసెంబర్ 11న జరుగు ఏపీ బీసీ మహా సదస్సు జయప్రదం చేయాలని ప్రత్తిపాడు నియోజకవర్గ భారత చైతన్య యువజన పార్టీ ఇన్చార్జ్ గొంప శివకుమార్ యాదవ్ కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రామచంద్ర యాదవ్ ఆధ్వర్యంలో బి సి వై ఒక రాజకీయ శక్తిగా కీలకమైన అడుగులు దిశగా బిసివై పార్టీ అడుగులు వేస్తుందన్నారు రాష్ట్రంలో బీసీల రాజ్యాధికారాన్ని సాధించేందుకు తీసుకునే నిర్ణయాలకు తొలి అడుగుగా భావించాలని ఆయన అన్నారు. బీసీ సంఘాల అధ్యక్షులు, బీసీల లోని అన్ని కులాలకు సంబంధించిన వ్యక్తులు,ప్రతి ఒక్కరు 11వ తారీఖున విజయవాడ లోని హోటల్ లెమన్ ట్రీ ప్రీమియర్ లో , ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు జరగనుందనీ, రాష్ట్రంలోని బీసీ పెద్దలు, నాయకులు ప్రతి ఒక్కరు సదస్సు పాల్గొని బీసీల ఐక్యత చాటాలన్నారు.

## ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలి.

**-వైసిపి కో ఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు.**

**కిర్లంపూడి,పెన్ పవర్, డిసెంబర్ 8:** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి నియోజకవర్గంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ప్రత్తిపాడు నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు పిలుపునిచ్చారు. ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వం గవర్నమెంట్ మెడికల్ కాలేజీ లను ప్రైవేటీకరణ చేయడాన్ని వ్యతిరేకిస్తూ కోటి సంతకాలు కార్యక్రమం పూర్తిచేసుకుని ప్రత్తిపాడు నియోజకవర్గం లంపకలోవ గ్రామం నుండి జలిగంపల ప్రభాకర్ ఆధ్వర్యంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు కిర్లంపూడి ముద్రగడ నివాసానికి తరలివచ్చి ప్రత్తిపాడు నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబుకు పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో పార్టీ విజయమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త అంకుటిత



దీక్షతో పనిచేయాలన్నారు. కోటి సంతకాల సేకరణ పూర్తి చేసిన లంపకలోవ వైసీపీ నాయకులను,కార్యకర్తలను ఈ సందర్భంగా ముద్రగడ గిరిబాబు అభినందించారు.

## సహకార సంఘం ఉద్యోగులు సమస్యలు పరిష్కరించాలని నిరసన.



**సమస్యలు పరిష్కరించుకుంటే ఆమరణ నిరాహార దీక్షలు.**

**ఏలేశ్వరం, పెన్ పవర్, డిసెంబర్ 8:** సహకార సంఘ ఉద్యోగులకు దీర్ఘకాలికంగా నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని సోమవారం నిరసన కార్యక్రమం చేపట్టారు. స్థానిక జిల్లా సహకార బ్యాంకు వద్ద
ఏలేశ్వరం, లింగంపర్తి, రాజవొమ్మంగి, అడ్డతీగల (యల్లవరం), ప్రాథమిక వ్యవసాయ సహకార
పరపతి సంఘాల ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన కార్యక్రమంలో తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కారిచాలని నినాదాలు చేస్తూ ప్లకార్డులను ప్రదర్శించారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఏలేశ్వరంశాఖ మేనేజరుకు అందజేశారు.తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కారిచని యెడల ఉద్యమం తీవ్ర తరం చేస్తామని, ప్రభుత్వం స్పందించిన పక్షంలో ఆమరణ నిరాహార దీక్ష కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు. ఈ సందర్భంగా ధర్నా కార్యక్రమంలో మీడియాతో మాట్లాడుతూ. జి ఓ నెంబర్ 36 వెంటనే అమలు చేయాలని, 2019బి2024వేతన సవరణ వెంటనే చేపట్టాలని ,గ్రాడ్యూటీ యాక్ట్ ప్రకారం అమలు చేయాలని, 2019 తరువాత చేరిన ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు డిమాండ్ చేశారు. సొసైటీ లాభ నష్టాలతో సంబంధం లేకుండా జీతాలు ఇవ్వాలని, సంఘాలకు షేర్ ధనం పై ఇవ్వాల్సిన 6% డివిడెంట్ వడ్డీ, చెల్లించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘాల సీ ఈ ఓ లు, జ్యోతుల శ్రీనివాస్, ఉప్పలపు విజయ్ కుమార్ రాజు, జె. గోపాల కృష్ణ, ఎం. మణిరాజు, కో-ఆపరేటివ్ జిల్లా యూనియన్ అధ్యక్షులు కె. ఆదినారాయణ, సహచర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎయిడ్స్ రహిత సమాజ నిర్మాణంలో స్వచ్ఛంద సంస్థల పాత్ర కీలకం

**దిశ క్లస్టర్ ప్రాజెక్ట్ మేనేజర్ బాలాజీ**

**పెద్దాపురం, పెన్ పవర్, డిసెంబర్ 8 :** ఎయిడ్స్ రహిత సమాజ నిర్మాణంలో స్వచ్ఛంద సంస్థల పాత్ర కీలకమని కాకినాడ, కోనసీమ జిల్లాల దిశ క్లస్టర్ ప్రాజెక్టు మేనేజర్ పి. బాలాజీ అన్నారు. మండల పరిధిలోని పులిమేరులో గల శాంతివర్ధన విభిన్న ప్రతిభావంతుల పాఠశాలలో హెచ్ఐవి బాధిత 70 కుటుంబాలకు సుమారు రూ. రెండు వేలు విలువ చేసే నిత్యావసర సరుకులు, దుప్పట్లను సోమవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ రాయవరపు వీరబాబు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సీపీఎం బాలాజీ మాట్లాడుతూ ఎయిడ్స్ రహిత సమాజ నిర్మాణానికి ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని, బాధిత కుటుంబాల పట్ల ఆత్మీయతను చాటుతూ శాంతివర్ధన సంస్థ అందిస్తున్న సేవలు అభినందనీయమని ఆయన అన్నారు. అనంతరం నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాకినాడ జీజీహెచ్ ఏఆర్టీ సెంటర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రత్నమణి, పాఠశాల ప్రిన్సిపాల్ సత్య, ఏఓ వేణుగోపాల్, ప్రత్తిపాడు ఐసిటిసి కౌన్సిలర్ కె.వి. రమణ, విహాన్ ప్రాజెక్టు కో-ఆర్డినేటర్ డేవిడ్ రాజు, సిఎన్ సి చిట్టితల్లి, సీహెచ్ఎల్ రవికుమార్. నాగమణి, దుర్గాభవాని, సత్యవతి, పాఠశాల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.




## మాదిగల ఆత్మీయ కలయికను విజయవంతం చేయాలి...ఎమ్మెల్సీ బొమ్మి ఇజ్రాయెల్ పిలుపు....




**అమలాపురంరూరల్, పెన్ పవర్, డిసెంబర్ 08:** ఎమ్మెల్సీ బొమ్మి ఇజ్రాయెల్ మాట్లాడుతూ అమలాపురం పట్టణం కొంకాపల్లి సత్తెమ్మ తల్లి గుడి వద్ద మాదిగల ఆత్మీయ కలయిక ఏర్పాటు చేసుకున్నామని భారీ సంఖ్యలో మాదిగలు తరలిరావాలన్నారు.
పాదయాత్ర లో మాదిగలకు ఇచ్చిన మాట నిలబెట్టుకుని ఎమ్మెల్సీ ఇచ్చిన ఘనత జగన్మోహన్ రెడ్డి అని కొనియాడారు.
రాబోయి రోజుల్లో అంబేద్కర్ కోనసీమ జిల్లా పార్లమెంట్ పరిధిలో రెండు ఎమ్మెల్యే స్థానాలు పెరుగుతాయని రెండు అసెంబ్లీ స్థానాలు మాదిగలుకు కేటాయించాలని ఆత్మీయ కలయిక సభ వేదికగా తమ గళం వినిపిస్తామన్నారు.
ఎన్నికలు ముందు చంద్రబాబు నాయడు, కూటమి ప్రభుత్వం మాదిగ కు ఇచ్చిన ఎమ్మెల్సీ హామీ నిలబెట్టుకుంటారో లేక హామీ మరిచి చరిత్ర హీనూలుగా మిగిల పోతారో తేల్చుకోవాలని ఎమ్మెల్సీ బొమ్మి ఇజ్రాయెల్ అన్నారు

## కోరుకొండ రైతుల భూములు జోలికొస్తే సహించేది లేదు..



**కోరుకొండ, పెన్ పవర్, డిసెంబర్ 8:** కోరుకొండ రైతుల భూముల జోలికొస్తే సహించేది లేదని ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ అన్నారు. ఈ సందర్భంగా కోరుకొండ శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థానం భూముల పేరుతో 11 సంవత్సరాల నుండి రిజిస్ట్రేషన్ నిలుపుదల చేశారని సోమవారం సదరు భూములో జాయింట్ ఇన్స్పెక్షన్ చేయటం జరిగింది. దీనిని రైతులు అడ్డుకున్నారు. అనంతరం కోరుకొండ తాసిల్దార్ కార్యాలయాన్ని ముట్టటించి ఎండోమెంట్ అధికారులకు, రెవెన్యూ అధికారులకు వ్యతిరేకంగా నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బలరామకృష్ణ తాసిల్దార్ కార్యాలయానికి చేరుకుని అన్నవరం ఈవో తో ఫోన్లో మాట్లాడుతూ రైతులకు కానీ కనీసం స్థానిక ఎమ్మెల్యే అయినటువంటి తనకు కూడా సమాచారం ఇవ్వలేదని ఎండోమెంట్ అధికారులపై రెవిన్యూ అధికారులపై ఘాటు వ్యాఖ్యలు చేశారు.

## నల్లబ్యాడ్జీలతో సహకార సంఘాల ఉద్యోగుల నిరసన




**ఆలమూరు, పెన్ పవర్, డిసెంబర్ 08:**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయ సహకార సంఘాల ఉద్యోగుల యూనియన్ ఐక్యవేదిక (జేఏసీ) పిలుపు మేరకు సహకార సంఘాల ఉద్యోగుల దీర్ఘకాలిక సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సోమవారం మండల కేంద్రమైన ఆలమూరు డీసీసీబి బ్రాంచ్ వద్ద మండలంలోని సొసైటి ఉద్యోగస్థులు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ప్రభుత్వం డిమాండ్లు పరిష్కరించే వరకు దశల వారిగా ఉద్యమిస్తామన్నారు. జిఓ 36 వెంటనే అమలు చేయాలని, ఉద్యోగుల రిటైర్మెంట్ వయస్సు ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగా 62 సంవత్సరాలకు పెంచాలని, 2019 తరువాత చేరిన ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని, సంఘాలకు సేరుధనంపై ఇవ్వవలసిన 6 శాతం డివిడెంట్, వడ్డీ చెల్లించాలని, సొసైటీ లాభ, నష్టాలతో సంబంధం లేకుండా జీతాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వీరికి సీఐటీయూ నాయకులు మద్దతు పలికారు.

# జనార్ధన స్వామిని దర్శించుకున్న రావులపాలెం భక్తులు.



**ఆలమూరు, పెన్ పవర్, డిసెంబర్ 08:**మార్గశిర మాసం సందర్భంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆలమూరు లో వేంచేసి ఉన్న శ్రీదేవి భూదేవి సమేత జనార్ధన స్వామి వారి ఆలయానికి భక్తులు పోటెత్తారు. రావులపాలెం నుంచి బస్సులో వచ్చి స్వామివారిని దర్శించుకున్నారు.వారికి ఆలయ ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ బైరిశెట్టి రాంబాబు సాదర స్వాగతం పలికారు. భక్తులంతా స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం వారికి తీర్థ ప్రసాదాలు అందించారు. మహా పవిత్రమైన రోజున జనార్ధన స్వామి దర్శనం చాలా ఆనందాన్ని కలిగించిందని భక్తులు సంతోషం వ్యక్తం చేశారు.

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS FLAT NO: 504, Bharat Towers, 5th lane, Dwaraka Nagar, Visakhaptanam, Andhrapradesh-530016, and published at H.NO: 38-4-216, MAHARANI STREET, MARRIPALEM, Visakhapatnam,Andhrapradesh-530018, Editor: GANTYADA APPARAO. Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, editorpenpower@gmail.com

## వంచుల, జెర్రెల, మొండిగడ్డ సచివాలయల్లో ఎంపిడీఓ ఆకస్మిక తనిఖీలు

* సిబ్బంది హాజరు, సేవల పురోగతిపై అధికారులు ఆదేశాలు



**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, డిసెంబర్ 8**:వంచుల,జెర్రెల, మొండిగడ్డ గ్రామ సచివాలయాల్లో శనివారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించిన ఎంపీడీఓ బిహెచ్వి రమణమూర్తి, డిప్యూటీ ఎంపీడీఓ (జి.ఎస్.డబ్ల్యూ.ఎస్ )జగదీష్ పలు విభాగాల పనితీరును పరిశీలించారు. సచివాలయ సిబ్బంది హాజరు, ప్రజా సేవలకు సంబంధించిన రికార్డులను పరిశీలించిన అధికారులు, సిటిజెన్ ఈకెవైసి మ్యాండటరీ బయోమెట్రిక్ సర్వేలు పెండింగ్‌లో ఉన్నవన్నీ వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు.గ్రామాల్లో త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఇంజనీరింగ్ అసిస్టెంట్లకు సూచించారు. హౌసింగ్ సర్వేలు నిర్దిష్ట కాలవ్యవధిలో పూర్తి చేయడంతో పాటు, ఇప్పటికే శాంక్షన్ అయిన ఇళ్లను త్వరితగతిన పూర్తి చేయించాల్సిందిగా సంబంధిత సిబ్బందిని ఆదేశించారు. పంచాయతీ కార్యదర్శులకు మాట్లాడుతూ, హౌస్ ట్యాక్స్ వసూళ్లు ఈ నెల 20వ తేదీలోగా 100% పూర్తిచేయాలి, అలాగే నాన్-ట్యాక్సులు కూడా లక్ష్యానికి అనుగుణంగా వసూలు చేయాలని అధికారులు స్పష్టం చేశారు.ఈ తనిఖీల్లో ఆర్డబ్ల్యూఎస్ ఎఈ కళ్యాణ్,డిప్యూటీ ఎంపీడీఓ బాలకృష్ణ పాల్గొన్నారు. అధికారులు ప్రజా సేవలపై రాజీ లేకుండా పనిచేయాలని సిబ్బందికి సూచించారు.

## డీడీవో వ్యవస్థతో 10 వేల ప్రమోషన్లు- పంచాయతీరాజ్ శాఖలో చారిత్రాత్మక నిర్ణయం

* ప్రమోషన్ల కోసం దశాబ్దాల వేచి చూసిన ఉద్యోగులకు ఉపశమనం
* జానపద కళలు మరియు సృజనాత్మక అకాడమీ చైర్మన్ డాక్టర్ వంపూరు గంగులయ్య



**స్టాఫ్ రిపోర్టర్,పాడేరు/గూడెం కొత్త వీధి,పెన్ పవర్, డిసెంబర్ 8:** పంచాయతీరాజ్ శాఖలో దీర్ఘకాలంగా ప్రమోషన్లు లేక ఇరుక్కుపోయిన సుమారు 10 వేలమంది ఉద్యోగులకు డీడీవో వ్యవస్థ ప్రవేశంతో పెద్దఎత్తున ప్రమోషన్లు ఇవ్వడం చారిత్రాత్మక నిర్ణయంగా అభివర్ణించబడుతోంది. మూడు దశాబ్దాలుగా ఒకే హోదాలో పనిచేస్తూ పదవీ విరమణ వరకు ఎదుగుదలకు అవకాశం లేని వేలాది మంది ఉద్యోగులకు ఈ నిర్ణయం ఊరటనిచ్చిందని జానపద కళలు సృజనాత్మకత అకాడమీ చైర్మన్ డాక్టర్ వంపూరు గంగులయ్య పేర్కొన్నారు.ఈ సందర్భంలో జానపద కళలు%-%సృజనాత్మకత అకాడమీ చైర్మన్ డాక్టర్ వంపూరు గంగులయ్య మాట్లాడుతూ, పంచాయతీరాజ్ శాఖలో 30 ఏళ్లుగా నిలిచిపోయిన ప్రమోషన్ల ప్రక్రియకు డీడీవో వ్యవస్థ రావడంతో నూతన గతి లభించిందన్నారు. కూటమి ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంతో వేలాది మంది ఉద్యోగుల్లో ఆనందం వెల్లివిరిసిందని తెలిపారు.అలాగే, గత వైసీపీ ప్రభుత్వం ఉన్నపుడు ఇదే పరిస్థితుల్లో ఉంటే భారీ అవినీతి, డబ్బు వసూళ్లు జరిగేవని ఆరోపించారు. ఆ ప్రభుత్వంలో ఉద్యోగాలు, పదోన్నతులను రాజకీయ ప్రయోజనాలకు వాడుకునే ప్రయత్నాలు జరిగేవని ఆయన విమర్శించారు. ఉద్యోగులు చేరిన హోదాలోనే రిటైర్ కావాల్సిన పరిస్థితిని తొలగించిన ఈ నిర్ణయం పంచాయతీరాజ్ శాఖలో కొత్త చరిత్ర సృష్టించిందని గంగులయ్య అభిప్రాయపడ్డారు. ఈ చారిత్రాత్మక నిర్ణయం కేవలం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తో మాత్రమే సాధ్యమని అన్నారు.

## విశాఖ వైసీపీ అధ్యక్షుడు కె . కె . రాజు పుట్టినరోజు వేడుకలు



**గాజువాక :పెన్ పవర్ ,డిసెంబర్ 08** వైస్సార్సీపీ జిల్లా ప్రెసిడెంట్ కె . కె. రాజు పుట్టినరోజు వేడుకల్లో వైస్సార్సీపీ గాజువాక సమన్వయకర్త తిప్పల. శ్రీనివాస దేవన్ రెడ్డి ,
87వార్డు వైఎస్ఆర్సిపి అధ్యక్షుడు బొద్ద గోవింద్ ,గాజువాక బీసీ సెల్ అధ్యక్షుడు చిత్రాడ వెంకటరమణ, సోషల్ మీడియా ప్రెసిడెంట్. పిన్నింటి. సంతోష్,గ్రామ కమిటీ చైర్మన ప్రగడ.శ్రీనివాసరావు,దాక. సత్తిబాబు, హరీష్ వర్మ, తదితరులు పాల్గొన్నారు.

# పీఏసీఎస్ ఉద్యోగులు ధర్నా



**పెద్దాపురం, పెన్ పవర్, డిసెంబర్ 8** : రైతుల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న తమ సమస్యలను వెంటనే పరిష్కరించాలని పీఏసీఎస్ ఉద్యోగులు ఆందోళన బాట చేపట్టారు. ఆంధ్రప్రదేశ్ ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల ఉద్యోగుల సంఘ ఐక్య కార్యాచరణ సమితి పిలుపు మేరకు తమ డిమాండ్ల సాధనకు ఈనెల 6 నుంచి వచ్చేనెల 5వ తేదీ వరకు వివిధ దశల్లో ఆందోళనలు, నిరసన కార్యక్రమాలు చేపడుతున్న విషయం విదితమే. దీనిలో భాగంగా పీఏసీఎస్ ఉద్యోగులు సోమవారం స్థానిక జిల్లా కేంద్ర సహకార బ్యాంకు బ్రాంచ్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ఉద్యోగులు మాట్లాడుతూ రైతుల కోసం జీవితాంతం కష్టపడుతున్న తమకు న్యాయం జరిగేలా వెంటనే జీవో నెంబర్ 36 అమలు చేయాలని, పెండింగ్ లో ఉన్న మధ్యంతర భృతి విడుదల చేయాలని తెలిపారు. డీసీసీబీ పరిధిలోని పీఏసీఎస్ లలో పనిచేస్తున్న ఉద్యోగుల రిటైర్మెంట్ వయస్సును 62 సంవత్సరాలకు పెంచాలని, ప్రతీ ఉద్యోగికి కనీసం రూ.5 లక్షల ఆరోగ్య బీమా, రూ.20 లక్షల టర్మ్ ఇన్సూరెన్స్, 2019 తర్వాత చేరిన వారిని రెగ్యులరైజ్ చేయాలన్నారు. రాజకీయ వేధింపులు ఎట్టి పరిస్థితుల్లోనూ సహించేది లేదని స్పష్టం చేశారు. తమ డిమాండ్ల సాధనలో భాగంగా ఈనెల 16న జిల్లా సహకార శాఖాధికారి కార్యాలయాలు, 22న డీసీసీబీ ప్రధాన కార్యాలయాల వద్ద ధర్నా ధర్నా నిర్వహించనున్నట్లు తెలిపారు. అప్పటికీ తమ సమస్యలు పరిష్కారం కాకుంటే 29న విజయవాడలో మహా ధర్నా, జనవరి 5 నుంచి రిలే నిరాహార దీక్షలు చేపట్టనున్నట్లు వారు తెలిపారు. అనంతరం పెద్దాపురం డీసీసీబీ బ్రాంచ్ మేనేజర్ టి.యు.ఎన్. జ్యోతికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పెద్దాపురం బ్రాంచ్ డైరెక్టర్ గుణ్ణం వీర వెంకట సత్యనారాయణ, కట్టమూరు పీఏసీఎస్ సీఈవో శానపల్లి నాగభూషణం, కాండ్రకోట సీఈవో కె. అర్జునుడు, వీరవరం సీఈవో బి. శ్రీనివాస్, నల్లల వీర వెంకట సత్యనారాయణ, హిమ శేషాద్రి, తదితరులు పాల్గొన్నారు.

## గాజువాక ప్రాథమిక పాఠశాలలో వైద్య శిబిరం..

-ముఖ్య అతిథులుగా వార్డు కార్పొరేటర్ పల్లా శ్రీనివాసరావు, ప్రభుత్వ వైద్యురాలు హేమలత



**గాజువాక :పెన్ పవర్ ,డిసెంబర్ 08**
పారిశ్రామిక ప్రాంతం గాజువాక ప్రాథమిక పాఠశాలలో చైతన్య మహిళా డిగ్రీ అండ్ పీజీ కళాశాల విద్యార్థులు నిర్వహిస్తున్న ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరంలో వైద్య శిబిరాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వార్డు కార్పొరేటర్ పల్లా శ్రీనివాసరావు పాల్గొని ప్రారంభించారు.

మెడికవర్ నుండి అమభవజ్ఞులయిన వైద్యులు పాల్గని గ్రామప్రజలకు రక్తపోటు, సుగర్, బరువు మరియు కంటి పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణి చేసారు. మధ్యాహ్న కార్యక్రమంలో భాగంగా ఆరోగ్యం మరియు పరిశుభ్రత పై ప్రత్యక అవగాహన కార్యక్రమంలో స్థానిక మెడికల్ ఆఫీసర్ డా . హేమలత ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. వ్యక్తి గత పరిశుభ్రత పాటించక పోతే డెంగ్యూ, మలేరియా, డయేరియా వంటి వ్యాధులకు గురి అవుతారని అన్నారు.చెత్తను మున్సిపాలిటీ వారికి అందించాలని, శుభ్రమయిన నీటిని వినియోగించిలని తెలియచేసారు. అదేవిధంగా నడుపూరు హైస్కూల్లో యూనిట్ 2 శిభిరం నిర్వహిస్తున్న వాలంటీర్లకు ఏకాగ్రత, ఆత్మ విశ్వాసం పెరగడం, ఒత్తిడిని జయించడం మరియూ మానసిక ఆరోగ్య%శ్% ధ్యానం ద్వారా కలుగుతుందని పిరమిడ్ సంఘం వారు సహాయం తో నిర్వహించారు.మధ్యాహ్న సమయంలో భాగంగా విధ్యార్థులలో నాయకత్వ లక్షణాలు పెంపొందించేందుకు ఆటలపోటీలు నిర్వహించి విజయం సాధించిన వారికి బహుమతలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ యూనిట్ వన్ పి ఓ.సంతోషి,యూనిట్ 2 పిఓ లక్ష్మి కళాశాల యాజమాన్యం విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కరణం బూరయ్యకు తుమ్మలపల్లి రమేష్ పరామర్శ



**కిర్లంపూడి, పెన్ పవర్, డిసెంబర్ 8**:కిర్లంపూడి మండలం శృంగారయుని పాలెం గ్రామానికి చెందిన కరణం బూరయ్యను జగ్గంపేట నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ పరామర్శించారు.శృంగారాయునిపాలెం తెలుగుదేశం నాయకులు కరణం బూరయ్య ఇటీవల ప్రమాదానికి గురయ్యారు.విషయం తెలుసుకున్న రమేష్ బూరయ్యను పరామర్శించి యోగక్షేమలు అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో ఐటీ కోఆర్డినేటర్ అరినే రాజేష్, కుంచె రాజు, పుర్రె శ్రీను, పుర్రె గంగబాబు, కరణం పెద్దకాపు, మాదారపు వీరబాబు, అడ్డూరి పద్మారాజ్, గంధం వంశీ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గాజువాక ఎల్. వి నగర్ లో కే.టీ.బీ పిక్నిక్.



**గాజువాక :పెన్ పవర్ ,డిసెంబర్ 08**
విశాఖ జిల్లా గాజువాక నియోజకవర్గం 70వ వార్డు ఎల్.వి.నగర్ లో శ్రీ తిరుమల దేవరాయ కాపు తెలగ బలిజ సంక్షేమ సేవా సంఘం ఆధ్వర్యంలో ఆత్మీయ కలియక ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కే టి బి పెద్దలు,మాజీ ఎమ్మెల్యే చింతలపూడి వెంకటరామయ్య తోట రాజీవ్, కోరాడ రాజబాబు, గంటా రవితేజ,బిజెపి గాజువాక సమన్వయకర్త కరణం రెడ్డి నర్సింగరావు,గాజువాక సీఐ పార్థసారది,కాపు పెద్దలు కార్పొరేటర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో అతిపెద్ద సంఖ్య ఉన్న కాపు కులస్తులు నేటికీ అధికారం పొందకపోవడం బాధాకరమని అన్నారు. ఇప్పటికైనా కాపులందరూ ఏకమై అధికారాన్ని అధిరోహించాలని అన్నారు.రాష్ట్రంలో ఉపముఖ్యమంత్రిగా పవన్ కళ్యాణ్ ఉండడం ఎంతో గర్వించదగ్గ విషయమని అన్నారు. కాపు నాయకులు ఏ పార్టీలో ఉన్న వారి గెలుపుకు పార్టీలకు అతీతంగా సహకరించాలని వారు తెలిపారు. ఒకరికి ఒకరు విమర్శించుకునే పద్ధతిని మానుకోవాలని హితవ పలికారు. కాపు కులస్తులకు ఏ కష్టం వచ్చినా శ్రీ తిరుమల దేవరాయ కాపు తెలగ బలిజ సంక్షేమ సంఘం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.కాపు కులస్తులు అధిక సంఖ్యలో వనభోజనాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కసిరెడ్డి సత్యనారాయణ, జయరాజ్, కార్పొరేటర్లు బోండా జగన్,పీవీ సురేష్, రాజన రామారావు గుడివాడ లతీష్, ఖాతా బాలకృష్ణ, బాలు నాయుడు, ఈటి శ్రీను, అనిల్, ఎల్వీనగర్ సంక్షేమ సంఘం నాయకులు ప్రగాఢ పైడినాయుడు, చింతపల్లి సతీష్, తుంపాలా చిరంజీవి, చింత సత్యం, పెంటకోట రాంబాబు, సీతినా శ్రీను, మహేష్, గౌరినాయుడు, గొన్న బుజ్జి, కార్తీక్, హరి హరకుమార్,బి. సత్యవతి, నూకరత్నం, రాజ్యావరలక్ష్మి, కాపు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## డిఈఐ 2.0 పై అవగాహన కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన విజ్ఞాన్ కళాశాల



**కూర్మన్న పాలెం :పెన్ పవర్ ,డిసెంబర్ 12**
విజ్ఞాన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ఆటానమస్, దువ్వాడలో డిఈఐ 2.0: ది ఫ్యూచర్ ఆఫ్ ఇన్‌క్లూజివ్ అండ్ హై-పర్ఫార్మింగ్ వర్క్‌ప్లేస్ అనే అంశంపై అవగాహన కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు . ఆధునిక సంస్థల్లో డైవర్సిటీ, ఎక్విటీ మరియు ఇన్‌క్లూజన్ పద్ధతుల రూపాంతరం చెందుతున్న ప్రాముఖ్యతపై ఈ కార్యక్రమం దృష్టి సారించింది.కార్యక్రమానికి డా. షహజాదీ షేక్, హెడ్ - లెర్నింగ్ అండ్ డెవలప్‌మెంట్, బ్రాండిక్స్ ఇండియా, ప్రధాన అతిథిగా హాజరై రిసోర్స్ పర్సన్‌గా వ్యవహరించారు. ఆమెను సంస్థ హర్షపూర్వకంగా ఆహ్వానించింది. ఆమె తన ప్రసంగంలో డిఈఐ 2.0 సమగ్రత, సహకారం మరియు అధిక పనితీరు కలిగిన సంస్థాగత సంస్కృతిని నిర్మించడంలో ఎలా కీలక పాత్ర పోషిస్తుందో వివరించారు. నాయకత్వంలో సమాన అవకాశాలు, సహాయక వాతావరణాలు మరియు ఇన్‌క్లూజివ్ పద్ధతులు ఉద్యోగుల పనితీరు, నిబద్ధతను పెంపొందిస్తాయని ఆమె పేర్కొన్నారు . కార్యక్రమాన్ని మాస్టర్స్ ఇన్ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ విభాగం మరియు విమెన్ ఎంపవర్ మెంట్ అండ్ ప్రొటెక్షన్ సెల్ సంయుక్తంగా నిర్వహించారు. ఈ ఇవెంట్‌ను డబుల్యూ ఈపిసి ఇన్‌చార్జ్ డా. కె. మృదులాదేవి, ఏం బి ఏ విభాగాధిపతి డా. బీ. చంద్ర మరియు డబుల్యూ ఈపిసి విభాగ కోఆర్డినేటర్ బి. జ్యోత్స్న సమనియపరిచారు . ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డా. జే. సుధాకర్, రెక్టర్ డా. వి. మధ్యస్థనారావు, డీన్స్, విభాగాధిపతులు మరియు అధ్యాపకులు ముఖ్య అతిథి డా. షహజాదీ షేక్ కి కృతజ్ఞతలు తెలియజేసి సన్మానించారు.

## గూడెం కాలనీలో టిడిపి నాయకుల సమావేశం

స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ విజయం లక్ష్యం



**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, డిసెంబర్ 8:** మండల తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో గూడెం కాలనీలో టిడిపి నాయకుల సమావేశం జరిగింది. మండల టిడిపి అధ్యక్షులు పొత్తురు కొండలరావు, మండల ప్రధాన కార్యదర్శి ఎంపీటీసీ పసుపులేటి నాగమణి సమావేశాన్ని నేతృత్వం వహించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ గెలుపే ప్రధాన లక్ష్యంగా పనిచేయాలని నిర్ణయించారు. పార్టీ బలోపేతం, గ్రామస్థాయిలో కమిటీల ఏర్పాటు, కార్యకర్తల్లో ఉత్సాహాన్ని పెంపొందించడం వంటి అంశాలపై చర్చించారు. పార్టీ అభివృద్ధికి ప్రతి నాయకుడు, కార్యకర్త సమష్టిగా కృషి చేయాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు. కార్యక్రమంలో దేవరపల్లి సర్పంచ్ బుజ్జి బాబు, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ మొట్టడం శరబన్న దొర, కొర్ర బలరాం, పసుపులేటి రామకృష్ణ, ముక్కలి మహేష్, జూర్రా వెంకట లక్ష్మి, ముక్కలి కళ్యాణి, కె. నారాయణమ్మ, ఎం. రాంబాబు, కె. బుజ్జి బాబు, ఈశ్వర్ రావు, రామారావు, రామకృష్ణ తదితరులతో పాటు వివిధ పంచాయతీల టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షులు, కార్యదర్శులు పాల్గొన్నారు.

# మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను వ్యతిరేక ర్యాలిని జయప్రదం చేయండి

**10న వైసీపీ అధినేత వైఎస్ జగన్ ప్రైవేటికరణకు వ్యతిరేక కోటి సంతకాల సేకరణను గవర్నర్ కు సమర్పిస్తున్నారు.**

వైసిపి ముంచంగిపుట్టు మండల అధ్యక్షులు పాంగి పద్మారావు.

**ముంచంగిపుట్టు, పెన్ పవర్, డిసెంబరు 08.**మెడికల్ కళాశాలల ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ చేసిన వాటిని రాష్ట్ర గవర్నర్ కు సమర్పించు నేపథ్యంలో దానికి సంఘీభావంగా అరకు నియోజక వర్గ కేంద్రంలో స్థానిక ఎమ్మెల్యే, ఎంపీ, ఉమ్మడి విశాఖ జిల్లా పరిషత్ ఛైర్ పర్సన్ ఆధ్వర్యంలోని భారీ ర్యాలీ చేపడుతున్నట్లు వైసీపీ ముంచంగిపుట్టు మండల అధ్యక్షులు పాంగి పద్మారావు తెలిపారు. ఈ సంధర్భంగా సోమవారం ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ వైద్య కళాశాలలను ప్రైవేటీకరణ కు వ్యతిరేకంగా రాష్ట్రంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కోటి సంతకాల సేకరణకు సంపూర్ణ మద్దతు తెలుపుతూ కోటి సంతకాలకు సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నామన్నారు. ముంచంగిపుట్టు మండల స్థాయిలో ఒక పండుగ వాతావరణంలో ప్రభుత్వ వైద్య కళాశాలల ప్రైవేటీకరణ వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ నేపద్యంలో మండలం నుంచి 9వేల సంతకాల సేకరణ చేపట్టిన పత్రాన్ని ఇటీవల అరకు నియోజకవర్గం శాసనసభ్యులు రేగం మత్స్యలింగంకు అందించడం జరిగిందన్నారు. ప్రభుత్వ వైద్య కళాశాలల ప్రైవేటీకరణ వ్యతిరేకంగా గ్రామస్థాయి నుండి రాష్ట్రస్థాయి వరకు సేకరించిన కోటి సంతకాలను రాష్ట్ర గవర్నర్ కు10న అందించడం జరుగుతుందని, ఈ నేపద్యంలోనే ప్రభుత్వ వైద్య కళాశాలల ప్రైవేటీకరణను నిరసిస్తూ ఈనెల 10వ తేదీన ఉదయం 10 గంటలకు అరకు నియోజకవర్గం అరకు కేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహించడం జరుగుతుందన్నారు. కావున మండల ఎంపీపీ, వైస్ ఎంపీపీ, సర్పంచులు, ఎంపీటీసీలు, జిల్లా, నియోజకవర్గం స్థాయిలో వివిధ హోదాలో ఉన్న నాయకులు కార్యకర్తలు, వైఎస్ఆర్సిపి పంచాయితీ కమిటీలు, అభిమానులు ప్రతి ఒక్కరు పాల్గొని కార్యక్రమంలో విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

